PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 244 | విజయవాడ, సోమవారం 7 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 7 April 2025 | Rs

భారీ బహిరంగసభకు హాజరైన ప్రజానీకంలో ఒక భాగం ; సిపిఎం అఖిల భారత నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి

ఎర్రజెండాదే భవిష్యత్తు

- సోషలిజం నీడలో ఇప్పటికే 25 శాతం ప్రపంచ జనాభా
- భారీ బహిరంగసభలో ఎంఎ బేబి
- వక్ఫ్ సవరణ ప్రమాదకర వ్యూహం : పినరయి విజయన్
- దిగ్విజయంగా ముగిసిన సిపిఎం 24వ మహాసభ

ఎస్ శంకరయ్య మైదానం నుండి వి రాజగోపాల్

ఎర్రజెండాదే భవిష్యత్తు అని సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మదురైలోని ఎన్. శంకరయ్య మైదానం (రింగ్‌రోడ్ గ్రౌండ్)లో జరిగిన భారీ బహిరంగ సభలో తొలిసారి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని 25 శాతం మంది ఇప్పటికే సోషలిజం నీడలో ఉన్నారని, అభ్యుదయ శక్తుల పాలనలో ఉన్న దేశాల జనాభాను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య ఇంకా ఎక్కువేనని అన్నారు. దీనికి సంబంధించిన గణాంకాలు కూడా తన దగ్గర ఉన్నాయని చెప్పారు, అంతకుముందు ఈ నెల రెండో తేది నుండి ఐదు రోజుల పాటు స్థానిక సీతారాం ఏచూరి నగర్ లో జరిగిన సిపిఎం 24వ భారత మహాసభ ఆదివారం నాడు దిగ్విజయంగా ముగిసింది. అనంతరం స్థానిక మదురై పాండి గుడి సెంటర్ నుండి భారీ ప్రదర్శన నిర్వహించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుండి వచ్చిన లక్షలాది మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనకు ముందుభాగంలో వేలాదిమంది రెడ్‌షర్ట్ వలంటీర్లు కవాతు చేశారు. దీంతో ఆ పరిసర ప్రాంతాలు ఎర్రసముద్రాన్ని తలపించాయి. అనంతరం జరిగిన బహిరంగ సభకు సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి. షణ్ముగం అధ్యక్షత వహించారు.

లక్షలాదిమందితో కిక్కిరిసిపోయిన శంకరయ్య మైదానం, పరిసర ప్రాంతాలు నిండిపోయాయి, తన ప్రసంగం ప్రారంభంలోనే ఈ విషయాన్ని బేబి ప్రస్తావించారు. మదురై నగరంలోని చారిత్రాత్మకంగా ప్రఖ్యాతి గాంచిన వైగైనది ఎరుపురంగు సంతరించు కున్నట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శి హోదాలో తొలిసారి ఆయన

మిగతా 2లో

సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శిగా
ఎంఎ బేబి

- 18మందితో పొలిట్‌బ్యూరో
- 85 మందితో కేంద్ర కమిటీ
- 30 మంది కొత్తవారు
- 20 శాతం మంది మహిళలు
- ఎపి నుంచి వి శ్రీనివాసరావు, రమాదేవి, లోకనాథం

మదురై : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా మరియం అలెగ్జాండర్ బేబి ఎన్నికయ్యారు. మహాసభ చివరి రోజు ఆదివారం 85 మంది సభ్యులతో నూతన కేంద్ర కమిటీని ఎన్నుకుంది. కొత్త కేంద్ర కమిటీ ఎంఎ బేబీ ప్రధాన కార్యదర్శిగా 18 మంది సభ్యుల పొలిట్ బ్యూరోను ఎన్నుకుంది. వీరిలో ఎనిమిదిమంది కొత్తవారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు మహమ్మద్ సలీమ్ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీని ప్రతిపాదించారు. అశోక్ ధావ్లే మద్దతు పలికారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీని ఎన్నుకున్నట్లు పినరయి విజయన్ సభకు తెలిపారు. కేంద్ర కమిటీకి నలుగురు శాశ్వత ఆహ్వానితులు, ఏడుగురు ప్రత్యేక ఆహ్వానితులు. ఆరుగురు సభ్యులతో కూడిన సెంట్రల్ కంట్రోల్ కమిషన్‌ను ఎన్నుకున్నారు. ఇప్పటివరకు పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఉన్న ప్రకాష్ కరత్, బృందాకరత్, మాణిక్ సర్కార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులుగా కొత్తగా ఎన్నికైన వారిలో అమ్రారామ్, విజుకృష్ణన్, మరియం ధావలే, యు.వాసుకి, కె.బాలకృష్ణన్, జితేంద్ర చౌదరి, శ్రీదీప్ భట్టాచార్య, ఆర్.అరుణ్‌కుమార్ ఉన్నారు. వీరిలో అరుణ్‌కుమార్ తెలుగువారు. కేంద్ర కమిటీ సభ్యులలో 17 మంది అంటే 20శాతం మంది మహిళలున్నారు. 85 మంది సభ్యుల కేంద్ర కమిటీలో 30 మంది కొత్తవారు ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది. ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి, కె లోకనాథం కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. వారిలో డి.రమాదేవి, కె.లోకనాథం కొత్తగా ఎన్నికయ్యారు. గత కేంద్ర కమిటీలో 85 మంది సభ్యులు ఉండగా, ఇప్పుడు కూడా 85 మందే ఎన్నికవడం విశేషం.

2015లో విశాఖపట్నంలో సిపిఎం అఖిల భారత మహాసభ నుంచి సీతారాం ఏచూరి మూడు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2018లో హైదరాబాద్‌లో, 2022లో కన్నూర్‌లో పార్టీ అఖిల భారత మహాసభలు జరిగిన సంగతి తెలిసిందే. గత ఏడాది ఏచూరి అకాల మరణంతో ప్రకాష్ కరత్ పొలిట్‌బ్యూరో సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించారు.

ఉద్యమాలే ఊపిరిగా...

- సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి నేపథ్యం

7

ఆక్వా రంగాన్ని ఆదుకోండి

- సుంకాల నుంచి రొయ్యలకు మినహాయింపు కోరండి
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు సిఎం చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



అమెరికా విధించిన సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్‌కు సిఎం ఆదివారం లేఖ రాశారు. సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశం నుంచి ఎగుమతి అయ్యే సముద్ర ఆహార ఉత్పత్తులపై అమెరికా 27 శాతం దిగుమతి సుంకం విధించిందని తెలిపారు. 2023-24లో దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని, వీటిలో 92 శాతం రొయ్యలేనన్నారు. అమెరికా విధించిన సుంకాల కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని తెలిపారు. ఈక్వెడార్ వంటి దేశాల ఎగుమతులపై కేవలం 10 శాతం పన్ను అమెరికా విధిస్తుందని, ఇది మన దేశానికి నష్టం కలిగిస్తుందని తెలిపారు. ఇప్పటికే మన ఎగుమతిదారులు 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ సుంకం భారాన్ని మోస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 5 నుంచి కొత్త సుంకాలు అమలులోకి రావడంతో అమెరికాకు వెళ్లే అన్ని ఎగుమతులపై భారం పడుతోందన్నారు. మరోవైపు యూరోపియన్ యూనియన్‌లో మన ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేటు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకాలతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అమెరికా సుంకాల ఫలితంగా ఎగుమతులు నిలిచిపోవడం, శీతల గిడ్డంగులు ఇప్పటికే ఉత్పత్తులతో నిండిపోవడం, చేతికొచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియక రైతులు గందరగోళానికి గురువుతున్నారని తెలిపారు. సుంకాల కారణంగా పండిన పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపివేశారని పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఆక్వా రంగాన్నే సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని తెలిపారు. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు అన్ని వర్గాలకు సమస్యలు వచ్చాయని చెప్పారు. అమెరికా సుంకాల నుంచి రొయ్యలకు మినహాయింపు ఇచ్చేందుకు చర్చలు జరపాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సిఎం కోరారు. సకాలంలో జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించడం వల్ల ఆక్వారంగంపై ఆధారపడి ఉన్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడొచ్చని చెప్పారు.

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు

యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతి

- విద్యార్థి దశ నుంచీ వామపక్ష ఉద్యమాల్లోనే..
- పార్టీ తెలంగాణ, ఎపి రాష్ట్ర కమిటీల సంతాపం

7

భద్రాచలంలో వైభవోపేతంగా
సీతారాముల కల్యాణం

- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో, తిరుమల

తెలంగాణలోని భద్రాచలంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం వైభవోపేతంగా సాగింది. దాదాపు పదేళ్ల క్రితం నిలిచిపోయిన ముఖ్యమంత్రుల రాక ఆనవాయితీని పునరుద్ధరిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, తన సతీమణి గీతతో కలిసి నవమి వేడుకలకు వచ్చారు. ఉదయం 11.35 గంటలకు శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసిన ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ముఖ్యమంత్రి సమర్పించారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి దంపతులు మల్లు భట్టివిక్రమార్క, నందిని, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి మాధురి, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవ నిర్వహిస్తున్న అర్చకులు

టిటిడి తరఫున

భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవారికి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) చైర్మన్

మిగతా 2లో

ఒంటిమిట్టలో నవమి వేడుకలు

- కనులపండువగా ధ్వజారోహణం

2

రాంకీలో విషవాయువు లీక్

- కార్మికుడు మృతి

ప్రజాశక్తి- పరవాడ (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని రాంకీ ఫార్మా సిటీలో విషవాయువు లీకైంది. ఈ ఘటనలో ఓ కార్మికుడు మృతి చెందారు. యాజమాన్యం సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడమే ఈ ఘటనకు కారణమని తోటి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కథనం ప్రకారం... విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ సిఇటిపిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పరవాడ మండలం తానాం గ్రామానికి చెందిన చీపురుపల్లి అప్పలనాయుడు (41) పనిచేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి వ్యర్థ రసాయనాల శాంపిల్స్ సేకరిస్తుండగా గాఢమైన విష వాయువులు వెలువడ్డాయి. యాజమాన్యం ఆయనకు ఇచ్చిన మాస్కు ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో విషవాయువు ప్రభావానికి మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పరిశ్రమల శాఖాధికారి కె.సుధాకర్, డిప్యూటీ పొల్యూషన్ కంట్రోల్

మిగతా 2లో

అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ట్రంప్, ఎలన్ మస్క్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న అమెరికన్లు

5

అమెరికాలో నిరసన జ్వాలలు

- ట్రంప్, ఎలన్ మస్క్ తీరుకు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు
- టారిఫోన్మాదం, ఉద్యోగాల కుదింపుపై దేశమంతటా ర్యాలీలు

వృద్ధి రేటులో 2వ స్థానంపై సిఎం హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో అధిక వృద్ధి రేటు సాధించిన రాష్ట్రాల్లో ఎపి రెండో స్థానంలో నిలవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం 8.21 శాతం వృద్ధితో రెండో స్థానంలో నిలిచిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ గణాంక, పథకాల అమలు మంతృత్వశాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాల వృద్ధి రేటుకు సంబంధించిన నివేదిక విడుదల చేసిందన్నారు. ఈ నివేదికలో తమిళనాడు 9.69 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని, రాష్ట్రం 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన దాని కంటే 2.02 శాతం అధికంగా 8.21 శాతం వృద్ధి నమోదు చేసిందని వెల్లడించారు. దీంతో 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్' అంటూ ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగానే రాష్ట్రం కష్టాల నుంచి వృద్ధి స్థితికి చేరుకుందని చెప్పారు. ఈ పురోగతి వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో ప్రగతితోపాటు, ఐటి, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించడంతో సాధ్యమైందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రజల సమిష్టి విజయమని చెప్పారు. ఉజ్వల భవిష్యత్తు నిర్మాణాన్ని ఇదే విధంగా భవిష్యత్తులోనూ కొనసాగిద్దామన్నారు.

నేడు, రేపు మంత్రి డోలా డెహ్రాడూన్ పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ నెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో పర్యటించనున్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ మంత్రి వీరేంద్రకుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో రెండు రోజులపాటు చింతన్ శివిర్ సమావేశం జరగనుంది. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమశాఖ మంత్రులు హాజరవుతారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై మంత్రులకు అవగాహన కల్పించనున్నారు.

రేపు జగన్ సత్యసాయి జిల్లా పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సత్యసాయి జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, పాపిరెడ్డిపల్లెలో పర్యటించనున్నారు. వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు 8న ఉదయం 10:40 గంటలకు సత్యసాయి జిల్లా సికెపల్లికి చేరుకుంటారు. అక్కడ లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరిగి బయలుదేరి బెంగళూరుకు వెళతారని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదివారం పేర్కొంది.

స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వాల తీరు దుర్మార్గం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు దుర్మార్గంగా ఉందని బిహెచ్ఇఎల్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జిటిపి.ప్రకాష్ విమర్శించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఆదివారానికి 1469వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో పబ్లిక్ సెక్టార్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌పై సరిగ్గా స్పందించడం లేదన్నారు. అక్కడ ఉన్న ఉద్యోగులను విఆర్ఎస్ పేరిట ఇంటికి పంపించి, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి, కంపెనీని ప్రయివేటుపరం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ప్యాకేజీ పేరుతో నాటకాలు ఆడుతోందని విమర్శించారు. ఉద్యోగులకు, కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడం తగదన్నారు. ఇన్ని ఇబ్బందులున్నా కార్మికవర్గం ఉత్పత్తిలో భాగస్వామ్యమవుతూ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తోందని, ముందుముందు ఈ పోరాటం మరింత ఉధృతం కానుందని తెలిపారు.

రాంకీలో విషవాయువు లీక్

(మొదటిపేజీ తరువాయి)

బోర్డు అధికారి జివిఎస్ నారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలి : ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్

మృతుని కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

రూ.50 లక్షల పరిహారం చెల్లింపునకు యాజమాన్యం అంగీకారం

కార్మికుని కుటుంబానికి రాంకీ యాజమాన్యం రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించడానికి అంగీకరించింది. దహన సంస్కార ఖర్చుల నిమిత్తం రూ.లక్షను వెంటనే అందజేసింది. అప్పలనాయుడు పిల్లలకు ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ విద్య అందించడానికి, ఆయన భార్యకు శాశ్వత ఉపాధి కల్పించడానికి అంగీకరించింది. గ్రూప్ ఇన్సూరెన్స్‌లో భాగంగా మరో రూ.10 లక్షలు చెల్లిం చడానికి, చట్ట ప్రకారం రావలసిన అన్నీ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. చర్చల్లో ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు పిఎస్.రాజు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు పైలా జగన్నాథరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, యాజమాన్య ప్రతినిధులు గిరిధర్ బక్షి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

అరకొరగా 'అత్యవసర' సేవలు

- మరమ్మతులకు 108 వాహనాలు
- సకాలంలో ఆస్పత్రులకు చేర్చలేకపోతున్న వైనం
- క్షతగాత్రులకు తప్పని ఇబ్బందులు

కాకినాడలో మరమ్మతులతో షెడ్డుకు చేరిన 108 వాహనం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ప్రమాదాలు జరిగినప్పుడు 108 అంబులెన్స్ సేవలు అరకొరగా అందుతున్నాయి. 108 సేవలను ఆశ్రయిస్తున్న తరుణంలో వాహనాలు అందుబాటులో లేవనే సమాధానంతో క్షతగాత్రులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకప్పుడు ఫోన్ చేసిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే క్షతగాత్రుల ముందు వాలిపోయిన 108 వాహనాలు ఇప్పుడు ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. పలు వాహనాలకు కాలం చెల్లిపోవడంతో తరచూ మరమ్మతులకు గురై షెడ్లకే పరిమితమవుతున్నాయి. రాష్ట్రంలో 732 వాహనాలు ఉండగా 1,720 ఇఎంటిలు, 1,700 మంది పైలట్లు (డ్రైవర్లు) పని చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 68 వాహనాలు ఉండగా, 168 మంది ఇఎంటిలు, 167 మంది పైలట్లు సేవలందిస్తున్నారు. ప్రస్తుతం అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ నిర్వహణ బాధ్యతలు చూస్తోంది. వాహనాలను పట్టించుకోకపోవడంతో సిబ్బందికి, క్షతగాత్రులకు ఇబ్బందులు తప్పట్లేదు. కాకినాడ జిల్లాలో దాదాపు 90 శాతం వాహనాలు కాలం చెల్లినవే ఉన్నాయి. సుమారు మూడు లక్షల కిలోమీటర్లు తిరిగితే వాటి స్థానంలో కొత్త వాహనాలను ఏర్పాటు చేయాలి. కానీ, 3.50 లక్షల నుంచి 4 లక్షల కిలోమీటర్లకుపైగా తిరిగిన వాహనాలనూ వినియోగిస్తున్నారు. ఇటువంటి వాహనాలతో సిబ్బంది సతమతం కావాల్సి వస్తోంది. ప్రభుత్వానికి, కాంట్రాక్టు సంస్థకు అనేకసార్లు సమస్యలు విన్నవించినా ఎటువంటి ఫలితమూ ఉండడం లేదు.

కాకినాడ జిల్లా జగన్నాథపురం, రౌతులపూడి, పిఠాపురం, యు.కొత్తపల్లి, అన్నవరం, జగ్గంపేట, పెదపూడి, కాకినాడ రూరల్ తదితర మండలాలకు చెందిన వాహనాల సెల్ఫ్ మోటార్లు పనిచేయడం లేదు. వివిధ కారణాలతో వాహనాలు నిలిచిపోతే క్షతగాత్రుల బంధువులు వాటిని తోయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పలు సందర్భాల్లో గంటల తరబడి వాహనాలు సమయానికి చేరుకోలేకపోతున్నాయి. ప్రతి రోజూ మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్లి ఏదొక మరమ్మతు చేయించుకుని సేవలకు వెళ్లాల్సి వస్తోంది. కాజులూరు, పెద్దాపురం, ప్రత్తిపాడు, సామర్లకోట మండలాల వాహనాల టైర్లు అరిగిపోవడంతో పైలట్లు భయంభయంగా వాహనాలను నడుపుతున్నారు. గొల్లప్రోలు వాహనం పలు మరమ్మతులకు గురైంది. కనీసం హెడ్‌లైట్లు కూడా లేని పరిస్థితి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గ కేంద్రం పిఠాపురంలో వాహనం తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఇటీవల పది రోజులపాటు ఇది షెడ్డుకే పరిమితమైంది. క్షతగాత్రులు గగ్గోలు పెడుతుంటే పైపై మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి స్థానిక వాహనం అందుబాటులో లేకపోవడంతో కరప మండలానికి చెందిన వాహనాన్ని ఇక్కడికి తీసుకొచ్చి ఉంచారు.

ఫిట్‌నెస్ పరీక్షలు నిల్

జిల్లాలోని పలు వాహనాలు ఏడేళ్ల పైబడి సేవలందిస్తున్నాయి. కొత్త వాహనాలకు మొదటి రెండు సంవత్సరాలు ఫిట్‌నెస్ పరీక్షలు అవసరం ఉండదు. ఆ తర్వాత నుంచి ఏడాదికి ఒకసారి ఈ పరీక్షలు చేయాల్సి ఉంది. గత ఐదేళ్లుగా అరబిందో కాంట్రాక్ట్ సంస్థ ఫిట్‌నెస్ పరీక్షలు చేయించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ జిల్లాలోని వాహనాలు తరచూ మొరాయిస్తున్న నేపథ్యంలో పలు సందర్భాల్లో పక్క జిల్లాల వాహనాలను రప్పిస్తున్నారు. దీంతో, క్షతగాత్రులు సరైన సమయానికి ఆస్పత్రులకు చేరలేకపోతున్నారు.

నిర్వహణ ఖర్చులు ఏవీ?

క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిస్తున్న సందర్భాల్లో కాలం చెల్లిన పలు వాహనాలు తరచూ మేజర్, మైనర్ మరమ్మతులకు గురవుతున్నాయి. మేజర్ మరమ్మతులను నిర్వహణ సంస్థ చేయిస్తుంది. టైర్ పంక్చర్, ఇతర చిన్నచిన్న పనులను పైలట్లే చేయించుకోవాల్సి వస్తోంది. ఇలా ఒక్కొక్కరు నెలకు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. కొన్ని నెలలుగా ఖర్చులను సైతం సంస్థ ఇవ్వట్లేదు.

కక్ష పెంచుకొని కత్తితో దాడి

- యువతిపై హత్యాయత్నం కేసులో యువకుడు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం జిల్లా గరివిడి మండలం శివరాం గ్రామంలో యువతిపై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేశామని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. గ్రామంలో తన గురించి చెడుగా ప్రచారం చేస్తోందనే అనుమానంతో యువతిపై దాడి చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ మేరకు కేసు వివరాలను విజయనగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఎస్‌పి కథనం ప్రకారం.. శివరాం గ్రామానికి చెందిన బురిలి ఆదినారాయణ.. బాధితురాలు కోండ్రు అఖిల సోదరుడికి స్నేహితుడు. అఖిల కుటుంబ సభ్యులతోనూ ఆదినారాయణ సన్నిహితంగా ఉండేవాడు. విజయవాడలో ఉంటున్న ఓ మహిళకు ఆదినారాయణ అసభ్యకరమైన సందేశాలను ఇన్‌స్టాగ్రాంలో పంపినట్లుగా అఖిలకు తెలిసింది. దీంతో గ్రామంలో తన ప్రవర్తన గురించి చెడుగా ప్రచారం చేస్తుందని భావించి అఖిలతో ఘర్షణ పడ్డాడు. అఖిలపై కక్ష పెంచుకున్న ఆదినారాయణ ఈ నెల 5న ఇంట్లో ఎవరూ లేని సమయంలో కత్తితో దాడి చేసి అక్కడ నుంచి పారిపోయాడు. స్థానికుల సమాచారంతో ఎస్‌పి వకుల్ జిందాల్, స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. బాధితురాలు చెప్పిన ఆధారాలతో ఆదినారాయణను రెండు గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆదినారాయణ నేరం అంగీకరించాడని ఎస్‌పి వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

యువతికి ఎమ్మెల్యే, ఐద్వా పరామర్శ

విజయనగరంలోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు అఖిలను చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు పరామర్శించారు. అఖిలకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలో అఖిలను ఐద్వా జిల్లా కార్యదర్శి రమణమ్మ పరామర్శించి, ధైర్యం చెప్పారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మద్యం, గంజాయిని నియంత్రించాలని డిమాండ్ చేశారు.

కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడి మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కుక్క దాడిలో బాలుడు మృతి చెందిన సంఘటన గుంటూరులోని స్వర్ణ భారతినగర్‌లో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. స్వర్ణ భారతినగర్ ప్రాంతానికి చెందిన నాగరాజు, రాణి తమ కుమారుడు ఐజాక్ (4)తో కలిసి చర్చికి వెళ్లి వస్తున్నారు. ఇంటికి కొద్ది దూరంలో ఐజాక్‌పై కుక్క దాడి చేసింది. మెడపై కరవడంతో తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే, జంతు ప్రేమికుల పేరుతో కొంత మంది తమకు ఇబ్బంది కలిగిస్తున్నారని, అయినా వారిని ఎదుర్కొని కుక్కలను నియంత్రిస్తామని చెప్పారు.

వక్ఫ్ సవరణ ప్రమాదకరమైన వ్యూహం

- పినరయి విజయన్

సభలో అభివాదం చేస్తున్న పినరయి విజయన్

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం వివాదాస్పదమైన వక్ఫ్ సవరణ చట్టం తీసుకురావడం వెనుక ప్రమాదకరమైన వ్యూహం ఉందని కేరళ సిఎం పినరయి విజయన్ అన్నారు. అఖిల భారత మహాసభ ముగిసిన తరువాత జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 'ఈ చట్ట సవరణ ఒంటరిగా జరిగిన విషయం కాదు. ఇది ముందుగానే సిద్ధం చేసిన వ్యూహం. దీని వెనుక ముస్లింలను, క్రిస్టియన్లను ఒకరిపై మరొకరిని శత్రువులుగా చూపే వ్యూహం ఉంది' అని అన్నారు. మైనార్టీలను పరస్పరం ఢీ కొనేలా చేయడం ద్వారా లాభపడాలన్న లక్ష్యం దీనిలో ఉందని ఆయన చెప్పారు. 'ఆర్ఎస్ఎస్ చేస్తున్న ఈ కుట్రను గర్తించడంలో కొందరు విఫలమయ్యారని, దీనిలో ఇరు మతాలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు. 'ముస్లింలు, క్రిస్టియన్లు మైనార్టీల కిందకే వస్తారు, ఆర్ఎస్ఎస్ ఒక వ్యూహం ప్రకారం ఇరువురిని రెచ్చగొడుతోంది. 'వక్ఫ్ సవరణ చట్టం రాగానే ఆర్ఎస్ఎస్ అనుబంధ పత్రిక ఆర్గనైజర్ కేథలిక్ చర్చి ఆస్తుల గురించి రాసింది. ఇది కాకతాళీయంగా జరిగింది కాదు. కావాలనే రాశారు' అని చెప్పారు. ఇప్పటికే ఆర్ఎస్ఎస్ గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో ముస్లింలను లక్ష్యంగా చేసుకుంది. ఒడిశా మధ్యప్రదేశ్‌లలో క్రిస్టియన్లు బాధితులవుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో హిందువులు కాని ఆదివాసులు దాడులకు గురవుతుంటే, కేరళలో కమ్యూనిస్టులను వేటాడుతున్నారని ఆయన చెప్పారు. అంతకుముందే గౌరీలంకేశ్, కల్బుర్గి తదితర మేధావులను సంఘ్‌పరివార్ శక్తులు పొట్టనబెట్టుకున్నాయని అన్నారు. ఈ విషయాలు తెలిసినప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు మోడీ ప్రభుత్వానికి మద్దతివ్వడం బాధాకరమని చెప్పారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని చెప్పారు. తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వం తమకు అన్ని విధాలా సహకరిస్తోందని, రెండు ప్రభుత్వాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, ఇవి భవిష్యత్‌లోనూ కొనసాగాలని ఆయన అన్నారు.

బుల్డోజర్ రాజకీయాలకు ఎదురొడ్డేది ఎర్రజెండా : బృందాకరత్

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంతో పాటు, బిజెపి, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు అనుసరించే బుల్డోజర్ రాజకీయాలకు అడ్డుకునే శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉందని సిపిఎం సీనియర్ నేత బృందాకరత్ అన్నారు. బహిరంగ సభలో ప్రజల హర్షధ్వానాల మధ్య మాట్లాడుతూ ఇప్పటికే ఎర్రజెండా అనేకచోట్ల బుల్డోజర్ హింసను అడ్డుకుందని చెప్పారు. సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్దదేవ్ వంటి నేతలతోపాటు ఎందరో అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తితో పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మహాసభ సంక్షోభ సమయంలోనూ పార్టీ ఐక్యంగా, సమర్థవంతంగా పనిచేయగలిగిందని 24వ మహాసభ నిరూపించిందని చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏచూరి అనూహ్య మరణం తరువాత కూడా పార్టీ శ్రేణులు మతోన్మాదం మీద, ప్రజాసమస్యల మీద పోరాటాలు చేసి ఆయనకు ఘన నివాళులర్పించారని చెప్పారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. ఈ సభలో సిపిఎం సీనియర్ నేత ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, బాలకృష్ణన్, వాసుకి ఆహ్వానసంఘ కోశాధికారి రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాదే భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ప్రసంగం కవితాత్మకంగా పోలికలతోనూ, ఉదాహరణలతోనూ సాగింది, కేరళ, తమిళనాడులకు చెందిన పలువురు ప్రజా రచయితల, కవుల రచనలను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు. ఆయన ప్రసంగం సాగుతున్న సమయంలోనే ఒక్కసారిగా వర్షం ప్రారంభమవడంతో కలకలం రేగింది. సభ నుండి కొందరు వెళ్లిపోవడం ప్రారంభించారు. దీంతో ' ఇప్పుడు మన ముందు రెండు మార్గాలుఉన్నాయి. ఒకటి సభను అర్ధంతరంగా ముగించుకుని వెళ్లడం, రెండవది అవాంతరాలు ఎదురైనా సభను నిర్వహించుకుని ముందుకు వెళ్లడం. సభను ముగించుకుని వెళ్ళితే వర్షానికే భయపడి వెళ్లిపోయారంటారు. ఏం చేద్దాం... ఎంతటి త్యాగానికైనా సిద్ధమని చెప్పే మనం ఈ చిన్నపాటి వర్షానికే భయపడతామా? మనకు భయం లేదు. ఏ శక్తులు మనల్ని భయపెట్టలేవు. ఎంత కష్టం వచ్చినా, ఎన్ని నష్టాలు వచ్చినా మన ప్రయాణం ముందుకే..' అని అన్నారు. దీంతో ఎక్కడి ప్రజానీకం అక్కడే ఆగిపోయారు. కుర్చీలను తలలమీద పెట్టుకుని బేబి ప్రసంగాన్ని చివరి వరకు విన్నారు. ఉపన్యాసాన్ని కొనసాగించిన బేబి క్యూబా, ఉత్తరకొరియా, చైనా తదితర దేశాలను ప్రస్తావించారు. అనేక లాటిన్ అమెరికా దేశాల్లోనూ వామపక్ష విధానాలను ఆమోదించే పార్టీలు అధికారంలోకి వచ్చాయని చెప్పారు. మనకు పొరుగునే ఉన్న శ్రీలంకలోనూ వామపక్షం అధికారంలోకి వచ్చిందని వివరించారు, నేరుగా కమ్యూనిస్టు పార్టీలు, వామపక్ష భావజాలంతో అధికారంలో ఉన్న దేశాల్లోని ప్రజలను కలుపుకుంటే, 25 శాతం కన్నా ఎక్కువ .జనాభా సోషలిజపు నీడలో ఉందని వివరించారు, పెట్టుబడిదారి విధానపు సంక్షోభంతో ఎన్నో దేశాల ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న రక్షణాత్మక విధానాలు పెట్టుబడిదారి విధానపు అసలు స్వభావాన్ని, దానిలోని భయాన్ని ప్రపంచ ప్రజానీకం ముందు బట్టబయలు చేస్తున్నాయని చెప్పారు. దీనికి భిన్నంగా చైనా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించి ముందుకు సాగుతూ, ప్రపంచ ప్రజలకు కొత్త మార్గాన్ని చూపుతోందని అన్నారు. అదేసమయంలో కమ్యూనిస్టు ఉద్యమంలోని బలహీనతలనూ ఆయన ప్రస్తావించారు. 'ఈ మాటలు మనం చెబుతున్నామంటే దీనర్థం అంతా బాగుందని కాదు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం కొన్ని సంవత్సరాలుగా బలహీనపడింది. ఎదురుదెబ్బలు తగిలాయి. దీనిని మనం అంగీకరించాలి. కేరళలో వరుస ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించాం.అదే సమయంలో బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఎదురుదెబ్బలు తగిలాయి. వీటిని గుర్తించి సరిదిద్దుకుని ముందుకు సాగాలి అక్కడ మన కామ్రేడ్లు పోరాడుతున్నారు' అని అన్నారు. దేశంలో ప్రస్తుతం తిరోగామి శక్తులు అధికారంలో ఉన్నాయని అన్నారు. మతోన్మాద,కార్పొరేట్ శక్తుల కూటమి అధికారంలో ఉందని, నయా ఫాసిస్టు విధానాలను దేశంపై రుద్దుతూ భయోత్పాతాని సృష్టిస్తోందని చెప్పారు. ఈ విధానాలను ఎదిరించి, ప్రజలను సంఘటితం చేసి ముందుకు సాగాలని 24వ మహాసభ పిలుపుని చ్చిందని, ఆ లక్ష్యాలను సాధించడానికి సిపిఎంను, వామ పక్షాలను బలోపేతం చేయాలని అన్నారు, తన ప్రసంగంలో ఆయన ఇటీవల మరణించిన సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్దదేవ్ భట్టాచార్యలకు నివాళులర్పించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

జూన్‌లో పిఎంఎవై-యు 2.0 ఇళ్లకు శంకుస్థాపనలు

- 31,719 ఇళ్లు మంజూరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 పథకం కింద రాష్ట్రానికి 31,719 ఇళ్లు మంజూరయ్యాయి. ఆయా ఇళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ఏడాది జూన్‌లో శంకుస్థాపనలు చేసేలా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ పథకంలో నిర్మించే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 60:40 శాతం నిష్పత్తిలో నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. కేంద్రం ఒక్కో ఇంటికి రూ.1.50 లక్షలు ఇవ్వనుండగా, రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.లక్ష విడుదల చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.47,578.50 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.31,719 కోట్లు కాగా, లబ్ధిదారుని వాటా కింద ఒక్కొక్క లబ్ధిదారుడు రూ.4 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తమ్మీద లబ్ధిదారుని వాటాతో కలుపుకుని ప్రాజెక్టు విలువ రూ.2,06,173.50 లక్షలుగా ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అల్లూరి జిల్లా మినహా మిగిలిన 25 జిల్లాల్లోని అర్బన్ ప్రాంతాలను 126 ప్రాజెక్టులుగా వర్గీకరించారు. అత్యధికంగా కర్నూలు జిల్లాకు 2,644 ఇళ్లు మంజూరయ్యాయి.

ఒంటిమిట్టలో ధ్వజారోహణ కార్యక్రమంలో వేదపండితులు

ఒంటిమిట్టలో నవమి వేడుకలు

- కనులపండువగా ధ్వజారోహణం

ప్రజాశక్తి - యంత్రాంగం

వైఎస్ఆర్ జిల్లా కడప ఒంటిమిట్టలో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కీలకఘట్టమైన ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టిటిడి వేద పండితులు, అర్చకుల వేదమంత్రాల మధ్య ఆదివారం ఉదయం 9.30 గంటలకు వృషభ లగ్నంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. స్వామి, అమ్మవార్లకు టిటిడి సిబ్బంది పట్టు వస్త్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు భారీగా తరలివచ్చారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని కోదండ రాముడిని దర్శించుకున్నారు. మరోవైపు శ్రీ సీతారాముల కల్యాణం కోసం వాడే ముత్యాల తలంబ్రాల తయారీ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 11న సీతారాముల కల్యాణం జరగనుంది. ఇందులో ముత్యాల తలంబ్రాలను వినియోగించనున్నారు. శ్రీవారి సేవకులతో టిటిడి వీటి తయారీ ప్యాకింగ్‌ను ప్రారంభించింది. బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు కడప, అన్నమయ్య జిల్లాల నుంచి 425 మంది శ్రీవారి సేవకులు వచ్చారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ వేదిక వద్దకు తలంబ్రాలను తెచ్చారు. బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేసి వాటితోపాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. లక్షకు పైగా తలంబ్రాల ప్యాకెట్ల తయారీలో వారు భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, పిఆర్ఒ (ఎఫ్ఎసి) నీలిమ, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రామతీర్థంలో వైభవంగా రాములోరి కల్యాణం

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం రామతీర్థంలో సీతారాముల కల్యాణం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. స్వామివార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి స్వామివారికి మధుపర్కాలు సమర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంద్రకీలాద్రిపై శ్రీరామ నవమి వేడుకలు

విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. శ్రీ రామ నవమిని పురస్కరించుకొని రాజగోపురం ప్రాంగణంలోని కళావేదిక వద్ద శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణం వీక్షించారు. ఉపాలయమైన సీతానగరం శ్రీ మధ్విరాంజనేయ స్వామి దేవస్థానంలోనూ కల్యాణం కమనీయంగా జరిగింది.


ఇంద్రకీలాద్రిపై శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

భద్రాచలంలో వైభవోపేతంగా సీతారాముల కల్యాణం

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్.నాయుడు పట్టువస్త్రాలను సమర్పించారు. ఏటా ఈ సంప్రదాయం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలం ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇఒ ఎల్ .రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టిటిడి చైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నాన..

కల్యాణ వైభవాన్ని చాటేలా చూర్ణికను పఠించిన అనంతరం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన వేదమంత్రోచ్ఛరణాల నడుమ జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతమ్మ శిరస్సుపై అర్చకస్వాములు ఉంచారు. సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేయడంతో కల్యాణంలో కీలకఘట్టం ముగిసింది. ఉదయం 10.30 గంటలకు మిథిలా స్టేడియంలో మొదలైన కల్యాణ తంతు మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది.

పోటెత్తిన యాత్రికులు

నవమి సందర్భంగా యాత్రికులతో భద్రాచలం పోటెత్తింది. మిథిలా స్టేడియం కిక్కిరిసింది. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకకు దేశ నలుమూల నుంచి లక్షలాది సంఖ్యలో యాత్రికులు పోటెత్తారు. తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది.

నేడు పట్టాభిషేకం
హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

సోమవారం రామయ్యకు పట్టాభిషేకం జరపనున్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరు కానున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా

ప్రజాశక్తి - తిరుమల

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా తిరుమలకు విచ్చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం ఉదయం స్వామివారిని సందర్శించారు. ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ జె శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్‌ఛార్జ్ సివిఎస్‌ఒ హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో హోంమంత్రి

తిరుమల శ్రీవారిని రాష్ట్ర హోంమంత్రి అనిత ఆదివారం సందర్శించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. విజన్ -2047లో భాగంగా పి4 విధానంలో బంగారు కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలన్న సిఎం ఆశయానికి ఇబ్బందులు రాకూడదని శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నానని చెప్పారు.

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- బిల్లును ఉపసంహరించుకునే వరకు శాంతియుత పోరాటం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లు ఉపసంహరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వక్ఫ్ సవరణ బిల్లు భారత రాజ్యాంగానికి వ్యతిరేకమని, ఇది మైనారిటీల హక్కులను ఉల్లంఘిస్తోందని, కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకునే వరకు శాంతియుత ఆందోళనలు నిర్వహిస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు నిర్ణయించారు. 'సేవ్ ఇండియా - సేవ్ ఫండమెంటల్ రైట్స్' పేరుతో కర్నూలు రాయల్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.హఫీజ్ ఖాన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.ఎ.హఫీజ్‌ఖాన్, సీనియర్ హైకోర్టు న్యాయవాది వై.జయరాజు, న్యాయవాది ఖాలీద్, ఎక్స్-పిఎ, అడ్వకేట్ అక్రమ్, అడ్వకేట్ ఖలీల్, మైనార్టీ సీనియర్ నాయకుడు మోయిన్ ఖాన్, ట్రైబల్ నాయకుడు క్రైస్ట్, సీనియర్ బిసి నాయకుడు గడ్డం రామకృష్ణ, ఎస్‌సి నాయకుడు ఓబులేష్, కాంగ్రెస్ నాయకులు అనంత రత్నం, జిలాని బాష మాట్లాడారు. వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులకు సంబంధించిన పత్రాలు సమర్పించాలని వక్ఫ్ సవరణ బిల్లు ఆదేశిస్తోందని తెలిపారు. అయితే, తరతరాలుగా ఉన్న ఆస్తులకు సంబంధించిన పాత రికార్డులు లేకపోవడం సమస్యగా మారిందన్నారు. కొత్త చట్టం ప్రకారం వక్ఫ్ భూముల సర్వే హక్కులను కలెక్టర్లకు ఇవ్వడం వల్ల భూ వివాదాలు పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులు మతపరమైన, సామాజిక శ్రేయస్సు కోసం ఉద్దేశించినవని, వాటిపై ప్రభుత్వ జోక్యం అంటే మత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకునే వరకు శాంతియుత ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ నాయకులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సిపిఎం నాయకుడు, ఎస్‌సి, ఎస్‌టి, బిసిసి మైనారిటీ నాయకులు, దర్గా పీఠాధిపతులు, ముతవల్లీలు, మౌలానాలు హాజరయ్యారు.

నేడు, రేపు 'అడవి తల్లిబాట'కు అంకురార్పణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఈ నెల 7, 8 తేదీల్లో గిరిజన ప్రాంతాల్లో పర్యటించనున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందులో భాగంగా 'అడవి తల్లిబాట' పేరుతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఆయన పర్యటించనున్నారు. రూట్ మ్యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. 7న ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుండి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలం, పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతో పాటు అడవి తల్లిబాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. 8న ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేయనున్నారు. అక్కడ ఎకో టూరిజానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

'చెమట చెక్కిన వాక్యం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

విమర్శలో వైవిధ్య గ్రంథం 'చెమట చెక్కిన వాక్యం'

- పుస్తక పరిచయ సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

ఇటీవలి వచ్చిన సాహిత్య విమర్శలో అరుదైన విశ్లేషణాత్మకమైన శైలి కలిగిన కవిత్వ పరామర్శ 'చెమట చెక్కిన వాక్యం' అని పలువురు వక్తలు అన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు, కవి కెంగార మోహన్ రాసిన 'చెమట చెక్కిన వాక్యం' గ్రంథ పరిచయ సభ కర్నూలు టిజివి కళాక్షేత్రంలో ఆదివారం జరిగింది. సభాధ్యక్షులుగా సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు వ్యవహరించారు. సభకు రచయిత్రి నాగమణి ఆహ్వానం పలికారు. గ్రంథాన్ని ప్రముఖ విద్యావేత్త, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెంగార మోహన్ కవిత్వంలో సాహిత్య సృజన ఉండడం ఎంతో గర్వకారణమన్నారు. చిన్నప్పుడు గణితం బోధించినందుకు గుర్తుపెట్టుకొని మోహన్ పుస్తకాన్ని నా చేతులు మీదుగా ఆవిష్కరించడం గొప్పవిషయమని తెలిపారు. సాహిత్యంలో విమర్శస్థాయికి శిష్యుడు ఎదగడం ఆనందాన్నిచ్చిందన్నారు. సభాధ్యక్షులు జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ ఒక విమర్శ గ్రంథం రాయడానికి వందలాది పుస్తకాలు చదవాల్సి వస్తుందని, ఇది విమర్శకుడి ప్రతిభకు, ప్రజ్ఞకు నిదర్శనమని పేర్కొన్నారు. విరసం నాయకులు పాణి మాట్లాడుతూ పుస్తకంలో కవుల కవిత్వ రచనతీరు, వర్ణన, శైలి, శిల్పాలను వర్ణించడంలో కవి వైవిధ్యతను ప్రదర్శించారని తెలిపారు. మానవ సమాజం శ్రమతోనే నిర్మితమవుతుందని, శ్రమతో కూడిన ఈ కవిత్వ పరామర్శ శ్రమలో నుంచి ఉద్భవించిందని వెల్లడించారు. ప్రముఖ కథారచయిత్రి డాక్టర్ ఎం.ప్రగతి మాట్లాడుతూ ఇది నవతరం కవులకు పాఠ్య గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. తెలుగు కళాస్రవంతి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ.. లబ్ధప్రతిష్టులైన కవులు మొదలుకొని ఈనాటి కవుల వరకు సాగిన కవిత్వ ప్రయాణ పరిచయమే ఈ పుస్తకమన్నారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవులబసప్ప, టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ఐక్య ఉపాధ్యాయ పత్రిక చీఫ్ ఎడిటర్ కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. 'చెమట చెక్కిన వాక్యం' ఆధునిక సాహిత్యచరిత్రలో గొప్పగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా కవిని కథా రచయిత ఎస్‌డివి అజీజ్ సన్మానించగా, ఆవిష్కర్త విజయసారథిని కెంగార మోహన్ సన్మానించారు. సభకు సమన్వయకర్తగా సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు ఎంపి బసవరాజు వ్యవహరించారు. తనగల విజయులు వందన సమర్పణ చేశారు.

పండగపూట విషాదం

- కృష్ణా నదిలో స్నానానికి దిగి ముగ్గురు బాలురు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ (కృష్ణాజిల్లి)

పండగపూట విషాదం చోటుచేసుకుంది. కృష్ణా నదిలో స్నానానికి దిగి ముగ్గురు బాలురు మృతి చెందిన సంఘటన కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోదుమూడి గ్రామానికి చెందిన మత్తి యతి రాజకుమార్ (16), మతి గోపి కిరణ్ (15), మతి వీరబాబు (15) గ్రామంలోని రామాలయంలో జరిగిన శ్రీ రామ నవమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని మరి కొంతమంది యువకులతో కలిసి కొత్తపేట వద్ద ఉన్న కృష్ణా నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతు ఎక్కువగా ఉండడం వల్ల ముగ్గురు బాలురు గల్లంతయ్యారు. వీరితోపాటు ఉన్న యువకులు వారిని రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా కొద్ది సేపటికి ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు సిఐ యువకుమార్ తెలిపారు.

మత సంస్థలపై బిజెపి పెత్తనం

- కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలోని మత సంస్థలపై బిజెపి పెత్తనం చెలాయించాలని చూస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులపై కన్నేసి చట్టాన్ని సవరించిందని, భవిష్యత్తులో క్రైస్తవ మిషనరీ సంస్థల ఆస్తులు, ఆలయాల భూములపై దృష్టి పెట్టిందని అన్నారు. విజయవాడలోని దాసరి భవన్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలపై ఆందోళనలకు పార్టీ సిద్ధమైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13న విజయవాడలో సదస్సును నిర్వహించనున్నట్లు చెప్పారు. వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ప్రతిపక్షాలు నిర్ణయించినట్లు తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి వక్ఫ్ బిల్లుపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం హిందువులకు జరిగిన మేలేంటో చెప్పాలని ప్రశ్నించారు. అమరావతి స్వయం సమృద్ధి రాజధాని అని చెప్పే చంద్రబాబు రాజధాని నిర్మాణానికి రూ.62 వేలకోట్లు అప్పులు చేయడాన్ని తప్పుబట్టారు. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసి, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో కేవలం 3 రోజుల వ్యవధిలోనే రూ.5,760 కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గత ఏడాది రూ.90 వేలకోట్లు వరకూ అప్పులు చేశారని పేర్కొన్నారు.

బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు
- అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యాన మే 20న తలపెట్టిన దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. ఉక్కు నగరంలోని సిఐటియు కార్యాలయంలో సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల నాయకత్వ నిర్మాణ వర్క్‌షాప్ ఆదివారం జరిగింది. ముందుగా సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఇ.బాలానందన్ శతజయంతి సభ నిర్వహించారు. వర్క్‌షాప్‌లో నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదాని, అంబానిలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తోందన్నారు. కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. స్వాతంత్ర్యానంతరం ప్రజల త్యాగాలతో జాతి నిర్మించుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్‌ఐసి, రక్షణ రంగ పరిశ్రమలు, గనులు, ప్రకృతి వనరులు.. ఒక్కమాటలో చెప్పాలంటే దేశ ఆర్థిక సర్వస్వాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయివేటీకరణను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. భూములు, రహదారులు, పోర్టులు తదితర ప్రజల ఆస్తులన్నింటినీ పెట్టుబడిదారులకు కారుచౌకగా అప్పగిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపులు ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా, రసాయన పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. వర్క్ షాప్‌లో సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, డి.రమణారావు, టివి.రమణ, ఆర్.శంకరరావు, బిసిహెచ్.పడాల్, వి.ఉమామహేశ్వరరావు, పి.మణి, జి.వరలక్ష్మి పాల్గొన్నారు.

అంజాద్ బాషా సోదరుడు అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్

మాజీ డిప్యూటీ సిఎం అంజద్ బాషా సోదరుడు అహమ్మద్ బాషాను కడప పోలీసులు ఆదివారం ముంబయి ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు. సోమవారం కడప కోర్టులో హాజరు పరచనున్నారు. కడపలోని వినాయకనగర్‌లో స్థలం విషయంలో జరిగిన దాడిలో అహమ్మద్ బాషాపై కడప తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రస్తుతం కడప ఎమ్మెల్యేగా ఉన్న మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి దంపతులను దూషించిన కేసులు అహ్మద్ బాషాపై ఉన్నాయి. టిడిపి నేతలపై సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. శనివారం రాత్రి ముంబయి నుంచి కువైట్ వెళ్లేందుకు విమానాశ్రయానికి అహమ్మద్ భాషా యం చేరుకోగా, ఇమ్మిగ్రేషన్ అధికారులు కడప పోలీసులకు సమాచారం అందించారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయనను కడప పోలీసులు అరెస్ట్ చేశారు.

ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనలో ఘర్షణ

- టిడిపి కార్యకర్తలపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలో శనివారం జనసేన పార్టీ ఎంఎల్‌సి నాగబాబు పర్యటన సందర్భంగా ఇద్దరు టిడిపి కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. గొల్లప్రోలు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... చినజగ్గంపేటలో ఎమ్మెల్సీ నాగబాబు పర్యటిస్తుండగా వన్నెపూడి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మోయల్ల నాగబాబు 'జై జనసేన' అని నినాదాలు చేశారు. అక్కడే ఉన్న చినజగ్గంపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు శిరం బాబులు, శిరం అప్పారావు జై వర్మ అని ప్రతి నాదాలు చేశారు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో మోయల్ల నాగబాబు బైకు ధ్వంసం అయ్యింది. వెంటనే పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా టిడిపి కార్యకర్తలు పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్టు గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. దీంతో టిడిపి కార్యకర్తలు శిరం బాబులు, అప్పారావులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మెస్సర్స్ శ్రీ నోముల బ్రదర్స్, ఫ్లాట్ నెం:111, మొదటి అంతస్తు, శ్రీ కన్యకా పరమేశ్వరి ఎన్‌క్లేవ్, సీతారామ గుడి ఎదురుగా, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522007, ఏపి. **2) మెస్సర్స్ శ్రీ నోముల బ్రదర్స్,** డోర్.నెం.163/1ఏ, నల్లపాడు రోడ్డు, గుంటూరు, ఏపి-522005. **3) మెస్సర్స్ శ్రీ నోముల బ్రదర్స్,** చిరునామా: మొదటి అంతస్తు, 106, ఏపి కాటన్ అసోసియేషన్, మెయిన్ రోడ్డు, లక్ష్మీపురం, గుంటూరు-522007, ఏపి. **4) శ్రీ నోముల చిన్న వెంకట సుబ్బారావు,** తండ్రి: లేట్ సూర్యనారాయణ, చిరునామా: ఫ్లాట్ నెం-5, 3వ అంతస్తు, సీతమ్మ గోల్డ్ అపార్ట్ మెంట్, 5/1 చంద్ర మౌళి నగర్, గుంటూరు-522007, ఏపి. **5) శ్రీ నోముల నాగమల్లేశ్వరరావు,** తండ్రి: లేట్ సూర్యనారాయణ, చిరునామా: డి.నెం. 3-20-29/1, ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ ఎదురుగా, రవీంద్ర నగర్, మొదటి లేన్, కొత్త పట్టాభిపురం, గుంటూరు-522006, ఏపి. **6) శ్రీమతి నోముల శారదా దేవి,** భర్త: ఎన్.చిన్న వెంకట సుబ్బారావు, చిరునామా: ఫ్లాట్ నెం.5, 3వ అంతస్తు, సీతమ్మ గోల్డ్ అపార్ట్‌మెంట్, 5/1 చంద్ర మౌళి నగర్, గుంటూరు-522007, ఏపి. **7) శ్రీ ఎన్. మధుసూధన రావు,** తండ్రి: లేట్ సూర్యనారాయణ, చిరునామా: డి.నెం. 9-2-49, ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక, సత్తెనపల్లి-522403, ఏపి. **8) శ్రీ ఎన్. లక్ష్మీపతి గుప్తా,** తండ్రి: లేట్ సూర్యనారాయణ, చిరునామా: ఎం.డి 3722, ట్రే సి.టి న్యూబర్గ్, ఐ.ఎన్47620, యు.ఎస్.ఏ.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ ఎన్. చిన్న వెంకట సుబ్బారావు, శ్రీ ఎన్. మధు సుధన రావు, శ్రీ ఎన్. నాగ మల్లేశ్వరరావు & శ్రీ ఎన్.లక్ష్మీపతి గుప్తా, కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-02-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.17-05-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-02-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

దిగువ వివరించబడిన తనఖా ఉంచిన స్థిరాస్తి/లు వివరములు: **ఆస్తి-1:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, వార్డు నెం:1, గుంటూరు రోడ్, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురుగా, వ్యవసాయ మార్కెట్ యార్డ్ పక్కన, డి.నెం.349/1సి1, సమీప డోర్ నెం. 5-14-30, 432.2/3 చ.గ.లు లేదా 363.72 చ.మీ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల చిన్న వెంకట సుబ్బారావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ తేది:16.07.2019, డాక్యుమెంట్.నెం.6194/2019, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం:1770/1991, తేదీ 09.07.1991) **తూర్పు:** ఆళ్ళ కోటేశ్వరరావు, త్రిపురమల్లు కృష్ణమూర్తి మరియు ఇతరులు, 24 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం:** శ్రీ కాకర్ల రామారావు గారి స్థలం, **పడమర:** వ్యవసాయ మార్కెట్ యార్డు భూమి, **ఉత్తరం:** శ్రీ పొట్టి రాజేశ్వరరావు గారి స్థలం. గూగుల్ కోఆర్డినేట్స్: 16.394264, 80.156488. **ఆస్తి-2:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, వార్డు నెం:2, రాళ్ళబండి వారి వీధి, డి.నెం.205/1, సమీప డోర్ నెం.4-7-103, 185.00 చ.గ.లు లేదా 154.68 చ.మీ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల లక్ష్మీపతి గుప్తా గారి పేరున కలదు. రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ తేది:16.07.2019, డాక్యుమెంట్.నెం.6194/2019, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం:1483/1988, మరియు 1484/1988, తేదీ 22.06.1988) **తూర్పు:** బజారు, **దక్షిణం:** శ్రీమతి శిఖాకోలను లక్ష్మి పవన కుమారి కాంపౌండ్ గోడ, **పడమర:** శ్రీ జవ్వాజి పున్నయ్య గారి కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** శ్రీ షేక్ ఖాసిం సాహెబ్ గారి భార్య శ్రీమతి షేక్ జాన్బీ గారి కాంపౌండ్ గోడ. గూగుల్ కోఆర్డినేట్స్: 16.397916, 80.149971

ఆస్తి-3: గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పోతూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామపంచాయితీ, హామ్లెట్ ఆఫ్ పోతూరు శివారు, KK's పల్లవి గార్డెన్స్, ఫ్లాట్ నెం.77, డి.నెం.475/ఏలో ఉన్న డి.నెం.లు: 489/1, 475/బి , 476/3, 474/3, 476/1ఏ, 476/2బి1, 474/4 మరియు 475/ఏ లో గల 600.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల చిన్న వెంకట సుబ్బారావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్.నెం.2939/2009, తేది:27.07.2009, ఎస్.ఆర్.ఓ నల్లపాడు పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ: **తూర్పు:** ఫ్లాట్ నెం.66 స్థలం, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.76 స్థలం. గూగుల్ కోఆర్డినేట్స్: 16.274348, 80.349415

ఆస్తి-4: ఐటెమ్-1: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, నారాయణ టెక్నో స్కూల్ బిల్డింగ్ దగ్గర, నాగార్జున నగర్, వార్డు నెం.1, డి.నెం.356/1, సమీప డోర్.నెం.5-9-1/4లో 180.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల చిన్న వెంకట సుబ్బారావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్.నెం.5258/2005, తేది:18.11.2005, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ: **తూర్పు:** ఫ్లాట్ నెం.22, రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడి ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం.39, రోడ్డు, **ఉత్తరం:** నోముల మధుసూధనరావు గారి ఆస్తి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.394724, 80.158853

ఐటెమ్-2: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, నారాయణ టెక్నో స్కూల్ బిల్డింగ్ దగ్గర, నాగార్జున నగర్, వార్డు నెం.1, డి.నెం.356/1, సమీప డోర్.నెం.5-9-1/4లో 180.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల చిన్న వెంకట సుబ్బారావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్.నెం.1665/1986, తేది:17.07.1986, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ: **తూర్పు:** ఫ్లాట్ నెం.22, రోడ్డు, **దక్షిణం:** గొర్రెపాటి ఈశ్వర్ రెడ్డి గారి ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం.39, రోడ్డు, **ఉత్తరం:** నోముల నాగమల్లేశ్వరరావు గారి ఆస్తి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.394724, 80.158853. **ఐటెమ్-3:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, నారాయణ టెక్నో స్కూల్ బిల్డింగ్ దగ్గర, నాగార్జున నగర్, వార్డు నెం.1, డి.నెం.356/1, సమీప డోర్.నెం.5-9-1/4లో 180.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల నాగ మల్లేశ్వరరావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్.నెం.547/2003, తేది:10.03.2003, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ: **తూర్పు:** ఫ్లాట్ నెం.22, రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుని ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం.39, రోడ్డు, **ఉత్తరం:** మద్ది సాంబశివరావు గారి ఆస్తి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.394724, 80.158853. **ఐటెమ్-4:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, నారాయణ టెక్నో స్కూల్ బిల్డింగ్ దగ్గర, నాగార్జున నగర్, వార్డు నెం.1, డి.నెం.356/1, సమీప డోర్.నెం.5-9-1/4లో 180.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీ నోముల నాగ మల్లేశ్వరరావు గారి పేరున కలదు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్.నెం.1664/1986, తేది:17.07.1986, ఎస్.ఆర్.ఓ సత్తెనపల్లి పేర్కొన్న విధంగా ఆస్తి వివరణ: **తూర్పు:** ఫ్లాట్ నెం.22, రోడ్డు, **దక్షిణం:** నోముల మధుసూధనరావు గారి ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నెం.39, రోడ్డు, **ఉత్తరం:** లక్ష్మీ గణపతి గుప్తా గారి ఆస్తి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.394724, 80.158853.

తేది: 05-03-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ శ్రీ విష్ణు ట్రాన్స్‌పోర్ట్, డోర్ నెం: 6-608, మెయిన్ రోడ్డు, దొండపాడు, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **2. శ్రీ తుమ్మేపల్లి మల్లికార్జున రావు, (మేనేజింగ్ పార్టనర్),** తండ్రి: టి.వెంకటేశ్వరరావు, డోర్ నెం: 12-16/2, ముక్త్యాల రోడ్డు, జగ్గయ్యపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **3. శ్రీ తుమ్మేపల్లి మల్లికార్జున రావు (మేనేజింగ్ పార్టనర్),** తండ్రి: టి.వెంకటేశ్వరరావు, డోర్ నెం: 13-170, ముక్త్యాల రోడ్డు, జగ్గయ్యపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **4. శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి (భాగస్వామి),** భర్త: శ్రీ తుమ్మేపల్లి మల్లికార్జునరావు, డి.నెం: 12-16/2, ముక్త్యాల రోడ్డు, జగ్గయ్యపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **5. శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి (భాగస్వామి),** భర్త: శ్రీ తుమ్మేపల్లి మల్లికార్జునరావు, డి.నెం: 13-170, ముక్త్యాల రోడ్డు, జగ్గయ్యపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.17-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.11-01-2022**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.17-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి-1: ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మున్సిపాలిటీ, డాంగే నగర్, హైదరాబాద్ రోడ్డు దగ్గర, ఆర్.ఎస్.నెం.162/2, ఫ్లాట్ నెం.89,90, ఎల్.పి నెం. 43/1980, సమీప డోర్.నెం. 6-975/1లో మొత్తం 1000 చ.గ.ల స్థలంలో 50.00 చ.గ.ల అవిభక్త మరియు పేర్కొనబడని వాటాతో గల భూపతి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ.అ.లు (845 చ.అ.ల ప్లింత్ ఏరియా, 55 చ.అ.ల బాల్కనీ ఏరియా & 200 చ.అ.ల కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా) ఉన్న నివాస భూమి & భవనం ఫ్లాట్ నెం: ఏ-3 శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** కారిడార్ మరియు మెట్ల కొంత భాగం, **ఉత్తరం:** గ్రౌండ్ ఫ్లోర్ నుండి శూన్యాకాశము. ఎస్.ఆర్.ఓ జగ్గయ్యపేటలో తేది:21.04.2010, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1964/2010 ప్రకారం. గూగుల్ కోఆర్డినేట్స్: 16.904139, 80.102611. **ఆస్తి-2:** ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మున్సిపాలిటీ, విజయవాడ రోడ్డు, ఎస్.జి.ఎస్ కాలేజ్ దగ్గర, రెవెన్యూ వార్డు నెం.3, ఆర్.ఎస్.నెం.365, డోర్.నెం.6-421/6ఈలో మొత్తం ఎకరా 2.40 సెంట్లలలో ఎకరా 0.17 సెంట్లు లేదా 500 చ.లింకులు లేదా 847 చ.గ.లలో గల నివాస భూమి & భవనం గ్రౌండ్ & మొదటి అంతస్తు శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ఇతరుల స్థలం, **దక్షిణం:** కర్నాటి పుల్లయ్య గారి స్థలం, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల స్థలం. ఎస్.ఆర్.ఓ జగ్గయ్యపేటలో తేది: 19.04.2007, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1686/2007 ప్రకారం. గూగుల్ కోఆర్డినేట్స్: 16.895889, 80.116389. **ఆస్తి-3:** ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మున్సిపాలిటీ, విలియంపేట, హెచ్.పి. పెట్రోల్ బంక్ దగ్గర, ఆర్.ఎస్.నెం.406/1, సమీప డోర్.నెం.15-151లో మొత్తం ఎకరా 0.76 సెంట్లలలో ఎకరా 0.38 సెంట్లు లేదా 1839.2 చ.గ.లు లేదా 1544.92 చ.మీ.లలో గల నివాస ఖాళీ భూమి శ్రీమతి తుమ్మేపల్లి పద్మావతి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** సర్కారు పోరంబోకు, **పడమర:** సర్కారు పోరంబోకు, **ఉత్తరం:** రోడ్డు. ఎస్.ఆర్.ఓ జగ్గయ్యపేటలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1433/2010, తేది: 26.03.2010 ప్రకారం. & రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1666/2010, తేది: 07.04.2010 ఎస్.ఆర్.ఓ జగ్గయ్యపేట వద్ద. గూగుల్ కోఆర్డినేట్స్: 16.904139, 80.102611.

తేది: 04-04-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

homefirst — We'll take you home

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **05.04.2025**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **05.04.2025**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫాసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర. సం.	ఖాతా చిరునామా మరియు రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) పేరు	అమలు చేయబడిన సెక్యూరిటీల వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1.	రుద్రమల్ల అదాము, రుద్రమల్ల ఏసుమేరీ	ఇంటి- డో.నం.1019, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డివిజన్, జిఎమ్‌సి ఏరియా, గుంటూరు జిల్లా, డో.నం.1019, మున్సిపల్ పాత వార్డు నం.6, కొత్త వార్డు నం.11, బ్లాక్ నం.8, టి.ఎస్.నం.516, పాత మూల్యాంకనం నం.21456/ఏ, కొత్త మూల్యాంకనం నం.1021072381, డో.నం.16-5-135, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **హద్దులు :** తూర్పు : రోడ్డు, దక్షిణం : కోల్లమల ఏసు బక్త, పడమర : పెద్ద అచ్చయ్య మరియు కొండ్రాజు జోసెఫ్ ఆస్తి, ఉత్తరం : షెడ్యూల్-బి ఆస్తి.	Rs. 11,12,835
2.	కొనతం సాగర్ బాబు, కొనతం కృష్ణవేణి	ఇంటి- డో.నం.722, డో.నం.6-20, మూల్యాంకనం నం.1020, (డో.నం.6-61) ఎనమదల గ్రామం గ్రామ పంచాయతీ, ప్రత్తిపాడు మండలం, ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522019. **హద్దులు :** తూర్పు : జొన్నలగడ్డ ఏసు ఆస్తి 25', దక్షిణం : జొన్నలగడ్డ సుధీర్ బాబు ఆస్తి- 37', పడమర : పంచాయతీ బజారు-23', ఉత్తరం : పచ్చల రత్తమ్మ ఆస్తి- 34'.	Rs. 14,83,849
3.	దొండపాటి కళ్యాణ్ బాబు, దొండపాటి వెంకట రెడ్డి, దొండపాటి వాణి	ఫ్లాట్-డో.నం.4-8 (పాత), 3-10 (కొత్త), ఆర్.ఎస్.నం.72-14, మూల్యాంకనం నం.331, కొత్త బాప్టిస్ట్ చర్చి, పడమటి హరిజనవాడ, మంత్రిపాలెం గ్రామం మరియు పంచాయతీ, నిడమోలు శివారు, మొవ్వ మండలం, మొవ్వ-521150. **హద్దులు :** ఉత్తరం : కుంపాటి చంద్రకాంతం ఆస్తి, దక్షిణం : కొల్లూరి ఆశీవాదం ఆస్తి, తూర్పు : 8.0 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : పంచాయతీ ఆస్తి మరియు చర్చి.	Rs. 10,46,846

మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు ఎఫ్ఆర్ఓ 5196 (పాత), కొత్త మున్సిపల్ నం.17-2-180, కొలత 300 చ.గ.లు. చావని నది అలిబాగ్ హైదరాబాద్, తెలంగాణ-500023 వద్ద ఉన్న **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోతికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు ఆస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం : గుంటూరు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
తేది : 07.04.2025

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

గుంట నక్కల రాజ్యం

జాతీయ పక్షి అన్న బిరుదు దేనికిక?
ఆ ఆర్తనాదం మీ గుండెల్ని తాకడం లేదా?
నాగదేవత అంటూ చేసే పూజలు ఎందుకిక?
పచ్చని అడవుల్లేక కాలుతున్న రోడ్ల మీద
బతుకులు ఎందుకు?
లేగ దూడనో, లేత పిల్లనో పొగిడే
పొగడ్తలు ఎందుకిక?
గుండె దడతో పరుగులు తీసే గతి ఎందుకు?

ఇంటి బాల్కనీలో ఒక మొక్క
దాని చుట్టూ నాలుగు పిచ్చుకలు
వాటిని తోలినా తిరగబడే నా ప్రేమ

మరి 400 ఎకరాలు.. లక్షల్లో చెట్లు
వేలల్లో జీవరాశులు
కోట్లమంది భవిష్యత్తు ప్రశ్నించలేని దుస్థితి!

వెండి, బంగారం, వజ్రాలు
తీసుకుపోయిన తెల్లవాళ్ళు మూర్ఖులా?
మన జీవులను ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారు
హోదా ఉన్న రాజకీయులు మన భారతీయులా?
Democracy my foot!
ఎక్కడ ఉంది అయ్య ప్రజాస్వామ్యం?

జుట్టు పట్టుకొని, బట్టలు చీల్చేసి
లాక్కెళ్తున్నది ప్రకృతి కోసం పోరాడే విద్యార్థులనా?
లాక్కెళ్లాల్సింది దోపిడీలు, దౌర్జన్యాలు
రాజకీయాల ముసుగులో చేస్తున్న గుంట నక్కలని!
అధికారం నాయకుడిది కాదు; ప్రజలది
అసలా ప్రజలకు వ్యతిరేకంగా పోరాడే వాడు
నాయకుడు ఎలా అవుతాడు ?
దేశ ద్రోహి అవుతాడు కానీ!

– కూరెళ్ల శ్రీ శ్రేయ

ప్రపంచ వనంలోనే మనం

ఇప్పుడెవరూ తానై మిగల్లేదు
ఏ దేశమైనా ఏ మనిషైనా
ఆఖరుకు అవి కుల మతాలైనా
ఆ గుడి ఈ చర్చీ అది మసీదైనా
అన్నీ ప్రపంచ గొలుసులో బందీలే
ఇప్పుడు జలుబు ఎవరికి చేసినా
లోకంలో నలుసులన్నీ తుమ్మాలి

అప్పు షరతుల వడ్డీలే అయినా
ఎగుమతి దిగుమతి పన్నయినా
యుద్ధాలు ఎవడెందుకు చేసినా
ఒకడి జలుబుకు పరుడు తుమ్మాలి
పటీపటీమని పదే పదే తుమ్మి తీరాలి

కొందరికి తుమ్ము తేలిగ్గా వదలొచ్చు
ఇంకొందరికి రోగమై పెరగనూ వచ్చు
అదెందుకో! జలుబే అయినా
గరీబులనే గురిపెట్టి వెంటాడుతుంది
కొందరికి దీర్ఘకాలిక జలుబయితే
ఇంకొందరికి విష జ్వరాల జలుబు
రోజు కూలిది నిత్య భారాల జలుబు
నెల జీతగానిది సర్దుబాట్ల జలుబు

ఎవరైతేనేం ఏదీ వదిలించుకో లేనపుడు
పోరాటాల వైద్యానికి దిగక తప్పడం లేదు
రోగ నిరోధకానికి తప్పక కదలకా మానరు
అది ఏ దేశమైనా జనమైనా ఆ దారిలోనే
ఇదే... ఇదే కడకు చేపట్టే తుది వైద్యం!

– ఉన్నం వెంకటేశ్వర్లు

తెలంగాణ గాజా రక్త చిత్రం

ఏప్రిల్ రక్తసిక్తమవుతోంది
ఊపిరాడక గింజుకుంటోంది
పూలేడుస్తున్నాయ్ తోట కోసం
పక్షులల్లాడుతున్నాయ్
చెదిరిపోయిన గూడు కోసం
నాట్యమాడే నెమలి ఏడుపులు
నా గుండెల్లో గునపాలై గుచ్చుకుంటున్నాయి
పసిపిల్లంటి లేడి నేలరాలిన
చూపులు నా కలత నిద్రలో కదులుతోంది
ఆ విధ్వంసం కళ్ళముందు నుంచే వెళ్ళిపోతోంది
నా ఊపిరినీ లాక్కుపోతోంది
రక్తమాంసాల్లేని అడవి కదా
పచ్చని ఊపిరిని ప్రేమను పంచింది
తిరిగిస్తాడనుకున్న పిచ్చిది...
మాయమాటలతో ప్రాణం తీస్తున్నా
మాట్లాడలేకపోతోంది
ఉరిమి చూడలేకపోతోంది
మనుషులున్న గాజా మసైపోయిన దృశ్యం
మీద తెగిపడుతున్న తెలంగాణ గాజా రక్త చిత్రం ఇది
చరిత్ర మారుతోందంతే...
ఔరంగజేబులు మాత్రం కాదు
గుడ్లను పొదుగుతున్న తల్లులు
మనిషి ఆశ తగిలి శిలలైపోయాయ్...
గుడ్లలోంచి తలలు బయట పెట్టిన పిల్లలు
చుట్టూ చచ్చిపడున్న గులాబీలను చూసి
దాక్కుండిపోయాయ్...
అడవి మాయమవుతుంది
మనిషీ ఖాళీ అవుతున్నాడు
కథల పుస్తకాల్లో మరో కథకు చోటు లేదిప్పుడు..!

– అమూల్య చందు

వి.చంద్రశేఖర రావు జయంతి; పురస్కార సభ

13 ఏప్రిల్ 2025 ఆదివారం సాయంత్రం 6 గంటలకు గుంటూరు 2/7 బ్రాడీపేట, కొరటాల భవన్‌లో డాక్టర్ వి.చంద్రశేఖర రావు జయంతి –పురస్కారం 2025 సభ జరుగుతుంది. కలుంకూరి గుట్ట కథాసంపుటి వెలువరించి తెలుగు కథకు కొత్త చేర్పును అందించిన యువ కథాకెరటం కె.వి.మేఘనాథ్ రెడ్డి ఈ పురస్కారం అందుకోబోతున్నాడు. పెనుగొండ లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించే ఈ సభలో ఎ.కె.ప్రభాకర్, వాసిరెడ్డి నవీన్,కందిమళ్ళ శివప్రసాద్, కాత్రగడ్డ దయానంద్, వి.ప్రసూన పాల్గొంటారు .

– డాక్టర్ వి.ప్రసూన

అక్షరం

ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti
4 | విజయవాడ
సోమవారం 7 ఏప్రిల్ 2025

"రాసిందంతా సాహిత్యం కాదు. అందమైన భాషలో సత్యాన్ని వ్యక్తీకరిస్తూ మనస్సు మీద ప్రభావాన్ని కలిగించేది మాత్రమే సాహిత్యం."
- ప్రేమ్‌చంద్

విస్మృత ప్రజాకవి నక్కా చిన వెంకయ్య

ఆది ఆంధ్రులైన దళితుల సర్వతోముఖ సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి, సామాజిక పోరాట యోధుడు, కవి, రచయిత నక్కా చిన వెంకయ్య. 'అంటు మానకుండా మీరు అడగవచ్చునా రాజ్యం?' అని జాతీయోద్యమ నాయకుల గుండెలదిరేలా ప్రశ్నించిన దార్శనికుడు. సామాజిక అసమానతలు తొలగిపోకుండా స్వరాజ్యం సిద్ధించినంత మాత్రాన ఫలితం లేదని హెచ్చరించాడు. సర్వ మానవ సమానత్వం సాధించినపుడే ఖ్యాతిగాంచిన హిందూమతం నీతి' నిలుస్తుందని హితవు చెప్పాడు. ఈ కవి, నాయకుడు 1908లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని వంగాయగూడెంలో నిరుపేదలైన ఈరమ్మ, కర్రయ్య దంపతులకు జన్మించాడు. ఐదవ తరగతి వరకు చదువుకున్నప్పటికీ సమర్థవంతమైన దళితనాయకునిగా, సాంఘిక సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధునిగా ప్రజల మన్ననలందుకున్నాడు. చిన వెంకయ్య సోదరులైన పెద వెంకయ్య, పకీర్ ఇద్దరు కూడా స్వాతంత్ర సమరయోధులే! చిన వెంకయ్య భార్య మాణిక్యమ్మకు సంతానం కలగకపోవడం వల్ల యాభయ్యేళ్ల వయస్సులో ఈయన వజ్రమ్మను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. మార్తాండ రామకృష్ణ, విద్యాసాగర్, వీరిద్దరూ ప్రస్తుతం ఏలూరులో జీవిస్తున్నారు.

కవిగా, రచయితగా, సంఘసేవకునిగా, అన్నింటికీ మించి దళిత జనోద్ధారకుడిగా నక్కా చిన వెంకయ్య నాలుగున్నర దశాబ్దాలు విశేషమైన సేవలందించాడు. హరిజనోద్యమం, ఆది ఆంధ్ర ఉద్యమాలు వెంకయ్యకు సమాజం పట్ల కర్తవ్యాన్ని నిర్దేశించాయి. కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సదస్సు అంటరానితనాన్ని నిర్మూలించాలని, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారించాలని చారిత్రాత్మకమైన పిలుపునిచ్చింది. 1917లో విజయవాడలో భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షతన జరిగిన ఆది ఆంధ్ర సదస్సు దళిత నాయకుల్లో సరికొత్త ఉత్తేజాన్ని కలిగించింది. 1921లో ఏలూరులో జరిగిన ఆదిఆంధ్ర సదస్సు ఈ ప్రాంతంలోని అణగారిన ప్రజల్లో కొత్త చైతన్యాన్ని రేకెత్తించింది. అదే సంవత్సరం మహాత్మా గాంధీ ఏలూరు పట్టణాన్ని సందర్శించి, అంటరానితనం నిర్మూలన గురించి, దళితుల విద్యావశ్యకత గురించి ప్రసంగించాడు. పద్నాలుగేళ్ల ప్రాయంలో ఈ సభకు హాజరైన చిన వెంకయ్య గాంధీ ఉపదేశాలతో ప్రేరణ పొందాడు. 'మేఘాలను నమ్ముకున్న రైతు చిక్కుల్లో పడ్డట్లు, అంతా గవర్నమెంట్ చేస్తుందని, తమ చిక్కులు విడిపోతాయని పంచములు తలిస్తే ముప్పు తప్పదు. సమర్థులైన నాయకులు గ్రామగ్రామానికి వెళ్ళి ప్రచారం చేసి సవర్ణ, అవర్ణ హిందువులలో సంచలనం కలిగించాలి. హరిజనులు తమ జన్మహక్కులకై పోరాడాలి.' అన్న భయ్యా సూర్యనారాయణ మూర్తి పిలుపునందుకొని చిన వెంకయ్య దళితవాడల్లో పర్యటించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేశాడు. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు సహకారంతో వంగాయగూడెంలో శ్రీరామకృష్ణ పరమహంస భండాగారాన్ని స్థాపించాడు. ఆకలి బాధలతో సతమతమవుతున్న దళిత బిడ్డలకు ఉచిత భోజన వసతి కల్పించినపుడే వారు విద్యాభ్యాసం పట్ల శ్రద్ధ పెడతారని భావించాడు. అప్పటికే దళిత విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్వహిస్తున్న ఈలి వాడపల్లి, పండు లక్ష్మణ స్వామి, గొల్ల చంద్రయ్యల స్ఫూర్తితో మాల మాదిగ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అనేక వసతి గృహాలను స్థాపించి,

వేలాదిమంది ఉన్నత భవితకు బాటలు వేశాడు.

క్షేత్రస్థాయిలో తాను గ్రహించిన అనుభవాలను, దళిత విముక్తికి దారి చూపే ఆశయాలను జాతిజనులకు అందించాలనే సంకల్పంతో చిన వెంకయ్య సామాజిక కీర్తనలు రాశాడు. కుసుమ ధర్మన్న, గుర్రం జాషువా, బోయి భీమన్న లాంటి కవులు పద్యం, గేయం, నాటకం తదితర ప్రక్రియల్లో సాహిత్య సృజన చేస్తూ అసమాజ దుర్నీతిని ప్రశ్నిస్తుంటే, చిన వెంకయ్య కీర్తన ప్రక్రియను ఆశ్రయించాడు. భావప్రచారానికి కీర్తన అత్యంత శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నిరక్షరాస్యులైన అణగారిన వర్గాల్లో తక్షణ చైతన్యం కలిగించటం కోసం చిన వెంకయ్య ప్రభావశీలమైన, సందేశాత్మక కీర్తనలు రాశాడు. హిందూ సంస్కర్తల కార్యాచరణ పరిధిలోనే ముందుకుసాగాడు. దళిత క్రైస్తవులను శుద్ధి పేరుతో మళ్ళీ హిందూమతంలోకి మార్చడంలో ఏలూరు పరిసర ప్రాంతాల్లో కృషి చేశాడు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో నక్కా చిన వెంకయ్య గురించి పెద్దగా చర్చ జరగలేదు. కె.కె.రంగనాథాచార్యులు, యస్వీ.సత్యనారాయణ, శిఖామణి, జి.లక్ష్మీనరసయ్య, దార్ల వెంకటేశ్వరరావు తదితర విమర్శకులు తమ వ్యాసాల్లో ఆయన పేరు ఉటంకించారు. ఎల్లే విజయానందరాజు 'తెలుగు సాహిత్యం – హరిజన రచయితల సేవ', డాక్టర్ చిన్నయ్య జంగం 'ఆధునిక భారతదేశ నిర్మాణంలో దళితులు' వంటి సిద్ధాంత గ్రంథాల్లో ఆయన గురించి కొంతవరకు ప్రస్తావించారు. చిన వెంకయ్య ఉద్యమ జీవితం, సాహిత్య కృషి గురించి సముచితమైన విశ్లేషణ జరగలేదు. జయధీర్ తిరుమలరావు, కె.పి.అశోక్ కుమార్ సంపాదకత్వంలో వెలువడిన 'దళిత గీతాలు (1995)' సంకలనంలో చిన వెంకయ్య రాసిన ఎనిమిది కీర్తనలు ప్రచురితమయ్యాయి. 1935లోనే చిన వెంకయ్య హరిజన కీర్తనలు, మాకొద్దీ కల్లు సారా, పాలేరు మొదలగు గ్రంథాలను వెలువరించాడు. ఈ రచనల్లో హరిజన కీర్తనలు చాలా ప్రాచుర్యం పొందాయి. గానయోగ్యంగా, ధారణా సౌలభ్యంగా ఉండే శైలిలో చిన వెంకయ్య హరిజన కీర్తనలు రాసి సవర్ణులను, అవర్ణులను మెప్పించాడు. 'అంటు దోషము మానరేల, దానిని విడువరాదని మీరు పంతాలాడగనేల' అంటూ అగ్ర వర్ణాలను ప్రశ్నించాడు. దుర్భరమైన పేదరికం, అమానుషమైన అంటరానితనం నడుమ నలిగిపోతున్న కష్ట జీవుల వెతలను తన కీర్తనల్లో ఆర్ద్రంగా గానం చేశాడు. 'పగలనక రేయనక పాటుపడ్డను కానీ/ పట్టెడన్నం, గుడ్డ సున్న/ కడుపు మాడినా గంజి పొయ్యారు/ బాధ పడుచుంటే పలకరించారు' అంటూ దళితులనుభవించే వేదనలను కీర్తనల్లో చిత్రించాడు. శ్రమ దోపిడీని తీవ్రంగా నిరసించాడు. 'పంటా భూములనెల్ల పండించు వారాము మేము/ ఫలము భుజించు వారాలు మీరు' ఒక వర్గం కష్టపడుతుంటే మరొక వర్గం సుఖమను భవిస్తుందని శక్తివంతమైన వదనా పటిమతో సామాజిక వాస్తవికతను తెలియ జెప్పాడు. 'ఇంటి ముందు పశువు చస్తే ఈడ్చువారము/ పెంటాకుప్పలన్నీ ఎత్తి ప్రేమతో మిము చూతుము/ మనిషి చస్తే గొయ్యి తీతుము' ఇంత సేవజేసినా కొంతయినా సాటి మనుషుల పట్ల దయ చూపడం లేదని వెంకయ్య అసమాజ దుర్నీతిని ఎండగట్టాడు. నిజ జీవితంలో దళితుల పట్ల సవర్ణ హిందువులు అవలంబించే పచ్చి అవకాశ వాదాన్ని తన కీర్తనల్లో పదే పదే విమర్శించాడు. 'పండ్లు తెచ్చి ఇస్తే తంటా లేదంటా/ పిల్లవాళ్ళకు పాలియ్యొచ్చంట/ మాతో అవసరము లేకుంటే అవతలుండాలంట' అంటూ సమాజ వైపరీత్యాన్ని బట్టబయలు చేశాడు. 'మాదు కష్టమెల్ల తింటా మీరు, రక్త మాంసాదుల పిండుతారు' అని శ్రమ పీడనను తీవ్రంగా ఆక్షేపించాడు. 'చొక్కా తొడిగితే సహించలేరు, పంచ కడితేను పగ పెంచుతారు' అని దళితుల పట్ల వున్న అసహన వైఖరిని ఎత్తి చూపాడు.

'ముస్లింలతో విందు కలిసి ఆరగిస్తారు, కటికవారిని కలుపుకుంటారు, మంగలికి కాస్త మర్యాదిస్తారు, చాకలిని సరసన జేర్చుకుంటారు కానీ అంటరాని వారిని మాత్రం చెంతచేరనీయరని, వీరందరికంటే దళితులు హేయమైనవారా?' అని ఉక్రోషంతో వెంకయ్య ఆరోపించాడు. 'హిందూ మతములో పుట్టిన నుండి క్రైస్తవ మతములో చేరలేదండి', 'మాకూ మీకు దేవుడొక్కడే' అంటూ నాటి దళితుల్లోని ప్రాధేయపు ధోరణిని చిన వెంకయ్య కీర్తనల్లో పలికించాడు. భగవంతుడికి లేని అంటు మనుషులకు ఎందుకని కులాధిపత్యాన్ని నిరసించాడు. 'గాంధీబోధలన్నీ గట్టిగా వింటారు/ గాంధీతో ఉంటానంటారు/ వారు చెప్పినట్లు చేయలేరు/ మాల మాదిగల మన్నింపబోరు' అని గాంధీ అనుయాయుల కార్యాచరణలోని డొల్లతనాన్ని, హరిజనోద్యమ పరిమితులని చిన వెంకయ్య ఎత్తిచూపాడు. 'ఎంచిచూడ ఆదిఆంధ్రుల మేడుకోట్లు ఉంటిమి మేము/ ఇంతమంది ప్రజల మీరు ఎడమ చేయుట న్యాయమా'?' అని ఓటు రాజకీయాల కోణంలో సవర్ణులను హెచ్చరించాడు.

'హరిజన స్త్రీల అలరింపు' శీర్షికతో ప్రత్యేకంగా దళిత స్త్రీల సమస్యల గురించి మొదటిసారిగా కీర్తనలు రాసిన ఘనత కూడా చిన వెంకయ్యకే దక్కుతుంది.' వర్షమొచ్చినగాని మేమెల్ల వణుకుచూ నాటేయ్యాలంట/ భార్యనన్నట్లు పేలుదురయ్యా!/ గొప్ప కులమని నిక్కుదురయ్యా !/ చెప్పరాని పనులు చేశారు దొరలయ్య' అని దళిత స్త్రీలు ఎదుర్కొంటున్న వర్గ, కులవివక్షలను, వారిపై భూస్వాములు సాగించే లైంగిక హింసాకాండను ఈ కీర్తనలో ధ్వనింపజేశాడు. 'ఆడవారిపై ఇంత అన్యాయమొద్దండి../ హింసపెట్టొద్దు హిందువులారా! కుక్కల రీతి కొట్టగారాదు/ సవర్ణ స్త్రీలతో సమముగా చూడండి' అంటూ లింగ, కులపరమైన సమానత్వాన్ని కవి ప్రబోధించాడు. పాకీ పని, గ్రామశుద్ధి చేయు వారి దీన విలాపములను కీర్తనలుగా రచించాడు. 'నీళ్ళ సౌఖ్యమెల్ల మీకు మురికి కాల్వల నీళ్ళు మాకు' అని ఆవేదనతో ప్రశ్నించాడు. పూరి గుడిసెల కప్పుల్లోనుంచి సూర్యచంద్రులు తొంగిచూస్తూ తమకు కాంతిని ప్రసాదిస్తున్నారని కార్మికుల పేదరికాన్ని హృద్యంగా చిత్రించాడు. ఆది ఆంధ్ర ఉద్యమ ఆశయాలైన జీవకారుణ్యం, మద్యపాన నిషేధం లాంటి అంశాలను సమర్థవంతంగా తన రచనల్లో పొందు పరిచాడు. 'జీవ జంతువులన్ నీవలే చూడు' అంటూ జీవకారుణ్య ఆవశ్యకతను చాటిచెబుతూ, మాంసభక్షణను వ్యతిరేకిస్తూ జనరంజకమైన కీర్తనలు రాశాడు. చిన వెంకయ్య పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా విశేషంగా కృషి చేశాడు. దళిత కూలీల శ్రమ ఔన్నత్యాన్ని, వారి జీవితాలను కబళించే దోపిడీ వ్యూహాలను, దళితులు సంఘటితంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ 'పాలేరు' (1938) నాటకాన్ని రచించాడు. భూస్వామి బాపయ్య, దళిత కూలీలైన ఆదియ్య, నాగయ్య పాత్రల ద్వారా అగ్రవర్ణ పెత్తందారులకు, కూలీలకు మధ్య జరుగుతున్న సంఘర్షణను ఈ నాటకంలో చిత్రించాడు. బోయి భీమన్న పాలేరు నాటక స్ఫూర్తి, వామపక్ష భావజాల ప్రేరణ ఈ నాటకంలో కనిపిస్తుంది.

చిన వెంకయ్య సాహిత్యంపై ఆదిఆంధ్ర ఉద్యమ రథసారథి కుసుమ ధర్మన్న ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. అయితే ధర్మన్నలోని ధిక్కారస్వరం చిన వెంకయ్య సాహిత్యంలో వినబడదు. అక్కడక్కడ జలపాతంలా హోరెత్తినప్పటికీ, కొంత భావపరమైన సంయమనంతో పంటకాలువలాగా చిన వెంకయ్య సృజనవాహిని ముందుకు సాగింది. సగటు మనుషుల అవగాహనా సామర్థ్యాన్ని అర్థం చేసుకొని, పూర్తిగా వ్యవహారికభాషలో ఈ కవి రచనలు చేశాడు. సాహిత్య విలువలకు ఏమాత్రం ప్రాధాన్యతనివ్వకుండా సామాజిక విలువలకు తన రచనల్లో పెద్దపీట వేశాడు. 'వినుడి చెప్పుతాను మీకు వినయుడ నేనయ్య/ నక్కా వెంకయ్య బోధలు వినుచు మానుడయ్య' అంటూ కవి నామముద్రతో సౌమ్యంగా ప్రబోధిస్తూ ఎన్నో కీర్తనలు రాసిన చిన వెంకయ్య 1972 అక్టోబర్ 8వ తేదీ గుండెపోటుతో మరణించాడు. వందేళ్ల క్రితం చిన వెంకయ్య వ్యక్తం చేసిన భావాలకు నేటికీ ప్రాసంగికత ఉంది. ఇంకా ఆ స్థితిలోనే దళితులు జీవిస్తున్నారనటానికి ఈమధ్య జరిగిన ఎన్నో సంఘటనలు, దాడులే సాక్ష్యం. చిన వెంకయ్య లాంటి తొలితరం దళిత నాయకుల, సాహితీవేత్తల బహుముఖీన వరివస్యను ఈ తరానికందించవలసిన అవసరం ఉంది. విలువైన వారి రచనలను పునర్ముద్రించాలి. భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు అకాడెమీ వంటి సంస్థలతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.

– డాక్టర్ కోయి కోటేశ్వరరావు
94404 80274

గరుకురాతి లోకానికి ఇచ్చిన పూల బహుమతులు

తెలుగు కథాసాహిత్యానికి రాయలసీమ ప్రాంతీయత గొప్పబలాన్ని, వైవిధ్యాన్ని ఇచ్చింది. ఒక ప్రాంతపు జీవితం, దాని సమస్త వర్ణాలతో కథా ప్రక్రియని సంపద్వంతం చేసింది. ఇక్కడ పుట్టి, రాయలసీమ అనే స్థానిక ప్రత్యేకత నుంచి కథలు రాస్తూ తన కథావస్తువుని మాత్రం విశ్వజనీనం చేసిన అరుదైన రచయిత పాలగిరి విశ్వప్రసాద్. ఇక్కడి భాష, ఇక్కడి మనుషులు, ఇవే రోడ్లు, భవనాలు, గుడిసెలు, కులాల దాష్టీకాలు, అదే పేదరికం, కడగండ్లు, కుటుంబ ఘర్షణలు, ఇన్నిన్ని రాజకీయాలు– అన్నీ ఇక్కడి ప్రాంతానివే. కానీ సారాంశంలో అంతిమంగా మనుష లందరూ అన్నిచోట్లా ఇంతే. వారు ఇలాగే ఉంటారు. ఇలాగే క్రూరంగా, ప్రేమగా, అమాయకంగా, అమానవీయంగా, దయగా ఉంటారు. మానవ సహజాతాలలోని న్యాయా న్యాయాల మర్మాన్ని ఒడిసి పట్టడం కోసం ఆలోచనలతో, ఉద్వేగాలతో – తన బుద్ధిని, దయాన్ని రాపాడించగా వర్షించిన చినుకులు నల్లరేగడి నేలలను సారవంతం చేశాయి, ఈ కథలు పుట్టాయి.

మూడున్నర దశాబ్దాల పాలగిరి కథాజీవితానికి రెండు దశలు. 1989 – 1997 మధ్యకాలంలో రాసిన 12 కథల నుంచి పది ఎంపిక చేసి, 'చుక్క పొడిచింది' పేరుతో 2005లో ప్రచురించారు. అప్పటినుంచి 2014 వరకూ ఏమీ రాయలేదు. 2014 – 2024 వరకూ రాసినవి 13 కథలు. మొత్తం 23 కథలతో కలిపి వచ్చినది 'నల్లరేగడి నేలల్లో' కథాసంపుటి.

రాయాలన్న తపన బలంగా నిండినపుడు మాత్రమే రాశారు కనుక పాలగిరి కథల ప్రయాణ, పరిణామ క్రమం ఆసక్తికరం. తొలిదశనాటికి పావన నవజీవన బృందావనం నిర్మించబూనే ముందుయుగం దూతలకి ఉండే నైర్మల్యం, నిసర్గత, భావోద్వేగాల పరుగుతో, మార్పు మీద గొప్ప ఆశతో కథలు తళతళ మెరిసాయి. ఇవి చదువరులను నిలువనీయక వారి ఆలోచనల కొసకి నిప్పంటిస్తాయి. పాలగిరి దృశ్యమాన రచనా నైపుణ్యం వల్ల 'ముసురు' పట్టిన గుండెలతో 'తోలుబొమ్మల' తాండవాన్ని కళ్ళారా చూసిన పాఠకుల గుండెలు అవిసిపోతాయి. రెండవ దశనాటికి రచయితకి తన చుట్టూ ఉన్న అద్దుమాలిన లోకం మీద క్షమ, దయ, కరుణ కలిగాయి. మంచి చెడుల సుడిగుండం మధ్య పడి తిరగకుండా కాస్త ఆవలకి జరిగి చూడగల స్థితప్రజ్ఞత అలవడింది. దీనివల్ల మంచిచెడ్డల మధ్యనుండే సన్నటిగీతని మరింత స్పష్టంగా దర్శించగలిగారు రచయిత. అందుకోసం తన కథలకి కఠిన పరీక్షలు పెట్టారు. కొన్నిసార్లు కథ చెపుతున్న పాత్రలో తను నిలబడి మరీ పరీక్షించుకున్నారు. సత్యాన్ని స్వయంగా గ్రహించడానికి తానే ఒకపాత్రగా మారిపోయిన సందర్భాలున్నాయి. ఉద్వేగపూరితమైన కథనం మాత్రమే ఈ కథకునికి సరిపోలేదు. అందుకే వివిధ మానసికవత్తుల చిత్రణ ద్వారా లోకపు అంతరంగంలోకి, సామాజిక అన్యాయాలకు పరిష్కారాలు వెతకడం ద్వారా భౌతిక ప్రపంచపు అంచుల్లోకి చొచ్చుకుపోయారు. డియర్ మేరీల ఔన్నత్యానికి థాంక్యూ చెప్పడమే కాకుండా– హైవే భూముల చుట్టూ అల్లుకున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, మానవ సంబంధాల ఉత్థాన పతనాలను ఒకేదశ



కథారచనలో చూపించగలిగారు. కథకుడి అనుభవజ్ఞత వల్లనే ఈ కలనేత సాధ్యమైంది.

ఈ కథల్లో ఒక పాఠకురాలిగా నన్ను ఆకట్టుకున్న మంచిగుణం– రచయితకి ఉన్న సునిశిత పరిశీలనాశక్తి. 'మనిషి' కథలో ఒక పేద రైతు ఆసుపత్రిలో తండ్రి డిశ్చార్జ్ కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. నల్లరేగట్లో కాయకష్టం చేసిన బండ శరీరం మీద అతను బరుక్కుంటున్నపుడు వచ్చే శబ్దానికి నర్స్ మొహంలో సన్నని అసహ్య రేఖ. కానీ దాన్ని చెప్పకుండా చూపుడు వేలితో తన ఛాతీమీద సున్నితంగా రాసుకుంటూ ఉంటుంది. దురద పుడితే గీరుకునే పద్ధతి ఇదీ ఆ పేదవానికి చెప్పినట్లు ఉందని అంటారు రచయిత. ఈ సన్నివేశ కల్పనలో రెండు ఎదురుబొదురు వర్గాల మధ్య ఉండే సాంస్కృతిక అంతరాలను వ్యక్తం చేస్తారు. 'ముసురు' కథలో 'పందెం కోడిని గిరిలోనికి విడిచేవానికి, వెనక మడమ తొక్కేవాడున్నట్లు – ఆడేవాళ్ళ కన్నా మరింత ఆసక్తిగా చూస్తూ, ఆటగాళ్ళ వీపుల కూర్చున్నవాళ్ళు సలహాలిస్తు న్నారు' అని రాశారు. ఇక్కడ ఇటువంటి పోలిక తేవడానికి రచయితకి కోడి పందాలతో పాటు పేకాట ఆవరణం కూడా క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. ఇటువంటి చిన్న చిన్న వివరాలే కథనాన్ని వెలిగిస్తాయి.

కథలను బలంగా నిలబెట్టిన మరొక అంశం స్త్రీ పురుషుల మానసిక ప్రవృత్తులను బలంగా చిత్రించడం. 'ముసిరిన చీకటిలో' కథలో– అకారణంగా పెద్దగా నవ్విన వ్యక్తి, ఎదుటివారి మనసులో బలంగా ముద్ర పడటం కోసమే అలా నవ్వుతారని చెపుతారు. కట్టుబాటుకి ఆవల ఏర్పడే స్త్రీ పురుష సంబంధాలలోని వ్యక్తుల మానసిక ఘర్షణలు, 'ముసిరిన చీకటిలో', 'అడవి దారిన' వంటి కథలు చెపితే, ఆయాబంధాల ప్రాతిపదికలలోని కరకు పచ్చిదనాన్ని 'తోలుబొమ్మలు' కథ, ఆయాబంధాల సున్నితత్వాన్ని 'డియర్ మేరీ' వంటి కథలు చెపుతాయి. స్త్రీల లైంగికత మీద సమాజానికి ఉన్న ద్వంద్వ స్వభావాన్ని 'ఆకులు రాల్చిన కాలం' కథ చాలా బాగా చిత్రించింది. స్త్రీలు– డబ్బు కోసం ఒళ్లమ్ముకున్నా భరించగలిగే సమాజం తన శారీరక మానసిక అవసరాల కోసం వెతుకులాడడాన్ని ఎలా తప్పు పడుతుందో చూసినపుడు ఆ నెప్పి మన హృదయాలకూ తాకుతుంది. తన కథల్లోని స్త్రీ పాత్రలకి హృదయం అర్పించి వారి ప్రేమ, త్యాగ, దయా, మోస, ద్వేషగుణాల చిక్కుముళ్లను నిబ్బరంగా విడదీసి చూసుకుని, తిరిగి అందరి పట్ల సమదృష్టిని నిలుపుకున్న రచయితగా కనపడతారు పాలగిరి విశ్వప్రసాద్.

తను పురుష రచయిత కావడం వల్ల సహజంగా లభించిన ఒక సౌలభ్యాన్ని కథకుడు సమర్థంగా వినియోగించుకున్నారు. 'హైవే' చుట్టూ ఉన్న కుటుంబ రాజకీయాలతో పాటు జనరల్ రాజకీయాల సంక్లిష్టత లను చిత్రించడం, రోడ్లు, భవనాలు, టెండర్లు, చిన్న గ్రామాలు, టౌనుల్లో జరిగే అభివద్ధి నమూనా మీద చర్చ, అవయవ దానం మీద అవగాహన కల్పించడం, ఫాక్షన్ గొడవల నుంచి విముక్తి కోరుకున్న స్త్రీలు, ఎరుకలు, మాలమాదిగల జీవితాలు, గాయపడి పని చేయని ఎద్దు మీద హక్కు కోసం పేద రైతులు, మాల, మాదిగ కులస్థుల మధ్య పాత కట్టుబాటు రీత్యా తలెత్తిన తగాదా, మూడు పీడిత అస్తిత్వాల మధ్య ఏర్పడిన ఘర్షణని డీల్ చేయడానికి రచయితకి అనేక జీవితాలను తనలోకి ఆవాహన చేసుకోగల నైపుణ్యం కావాలి. అంతేకాక ఆయా పరిసరాల్లోకి స్వేచ్ఛగా వెళ్లగలిగే వెసులుబాటు, సంసిద్ధత ఉండాలి. అవన్నీ ఉండడం వల్లనే అనితరసాధ్యమైన కథలు రాయగలిగారు.

'వెల్లువ వెలిసింది' పాలగుమ్మి 'గాలివాన' కథని, 'థాంక్యూ డియర్ మేరీ' సంబంధం లేకపోయినా కలిసి యాత్ర చేసి ఆప్తులయిన కొకు ఒక నవలికలోని జంటని అందంగా గుర్తు చేస్తాయి. మొదటిదశ కథల్లో ప్రాంత మాండలికాలతో పాటు, కుల, వర్గ మాండలికాల మధ్య ఉన్న అర్థ, భావ ఛాయలను ఒక ఎరుకతో వాడారు. రెండవదశ కథల్లో సామాజిక మార్పులకి అనుగుణంగా, ఎంచుకున్న కథా వస్తువులకి అనుకూలమైన భాషాశైలులను నిర్మించు కున్నారు. ఈ సంపుటిలోని ప్రతికథా రచయిత ప్రాణంపెట్టి రాసిన కళారూపమే. ఈ పని ప్రతిభ కలిగిన మరి కొందరు రచయితలు కూడా చేయవచ్చు. కానీ 'ముసురు', 'తోలుబొమ్మలు' కథలు పాలగిరి విశ్వప్రసాద్ మాత్రమే రాయగలరు. మానవ నాగరికత దృఢంగా నిర్మించున్న అత్యున్నత విలువలు– పిచ్చివారు, వెర్రివారు, నిస్సహాయుల ముందు కుప్పకూలినపుడు పట్టరాని విభ్రమ కలుగుతుంది. ఏ వెలుగులకీ విలువల ప్రస్థానం అని ప్రశ్న ఎదురవుతుంది. అటువంటి విభ్రమని, సవాలక్ష ప్రశ్నలని పై రెండు కథల ద్వారా ఇచ్చినందుకు తెలుగు సాహిత్యం ఈ మేరకి మీకు ఋణపడి ఉంటుంది విశ్వప్రసాద్ గారూ! నల్లరేగడి నేలల్లో మొలకెత్తిన ఈ కథలు శాఖోపశాఖలు ఆలోచనలుగా విస్తరించి పాఠకుల సృజన దాహన్ని తీర్చగలవని నా నమ్మిక. అపురూప కథకునికి అభినందనలు.

– కెఎన్ మల్లీశ్వరి

కథలకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అవిభక్త శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా దీర్ఘకాలం (1969–1984) పనిచేసిన ఎ. వి. చయనులు 2000 సంవత్సరంలో మరణించారు. జీవించినంత కాలం పీడితవర్గ రాజకీయాలవైపు నిలబడ్డారు. ఆయన సాహిత్యాభిమాని. వారి స్మృతిలో కథలు ఆహ్వానిస్తున్నాం. 45 ఏళ్ల వయసులోపు వారు మాత్రమే పంపాలి. ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి. కథలు యూనీకోడ్/ పిడిఎఫ్‌లో ఉండాలి. పేజీల పరిమితి లేదు. కథావస్తువుకి పరిధిలేదు కానీ హాస్య, వ్యంగ్యరచనలకి ప్రాధాన్యం. ఎంపికైన ఒక కథకు 10 వేలు– ఎ. వి చయనులు స్మృతి సభలో ఇస్తారు. కథలు చేరడానికి **ఆఖరుతేదీ : 25 జూన్ 2025.**

కథలు పంపవలసిన చిరునామా :
S.A.VIDYA SAGAR, FLAT NUMBER 503, HILL PARK APARTMENTS, OPP VYSAKHI SKATING PARK MURALI NAGAR VISAKHAPATNAM 530007.
మెయిల్ ఐడి : vidyasagarsriadibhatla@gmail.com

– ఎస్ ఎ విద్యాసాగర్, 94923 40651

జాతీయ స్థాయి కథలు, కవితల పోటీ - 2025

'పురిమళ్ల ఫౌండేషన్' 7వ వార్షికోత్సవం సందర్భంగా 2025 సంవత్సరానికి గాను 'పురిమళ్ల ఫౌండేషన్ – అక్షరాల తోవ' సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి కథలు, కవితల పోటీ నిర్వహిస్తున్నారు. 'పురిమళ్ల శ్రీరాములు' స్మారక కథల పోటీల్లో ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.4000, తృతీయ బహుమతి రూ.3000లతో పాటు రూ.1000 చొప్పున రెండు కన్సలేషన్ బహుమతులు ఉంటాయి.

'పురిమళ్ల పద్మజ' స్మారక కవితల పోటీల్లో ప్రథమ బహుమతి రూ.4000, ద్వితీయ బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.2000 లతో పాటు రూ.1000 చొప్పున రెండు కన్సొలేషన్ బహుమతులు ఉంటాయి. వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారిలో ఒకరికి 'భోగోజు పురుషోత్తం – సముద్రమ్మ' గార్ల సాహితీ పురస్కారంతో పాటు రూ.10 వేల నగదు పురస్కారం అందజేయబడుతుంది. కథలు, కవితలు పంపటానికి చివరి తేది : 31 ఏప్రిల్ 2025. చిరునామా : భోగోజు ఉపేందర్‌రావు, ఇ.నెం.11–10–694/5, బురహాన్‌పురం, ఖమ్మం – 507001. సెల్ : 9494773969.

– పురిమళ్ల సునంద

13న చిన్ని నారాయణరావు సాహితీ అవార్డుల ప్రదానసభ

చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 13న ఆదివారం సాయంత్రం నెల్లూరు పురమందిరం ఏసీ హాలులో అక్షరోత్సవం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా ఏపీ వక్స్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ హాజరవుతారు. ఈ సభలో ప్రముఖ కవి బండారు ప్రసాదరావుకు ఫౌండేషన్ ప్రదాన అవార్డును అందజేస్తారు. ప్రముఖ కవులు పి.శ్రీనివాస్ గౌడ్, కొమ్మవరపు విల్సన్ రావు, అవధానుల మణిబాబులకు సాహితీ పురస్కారాలను అందజేస్తారు. శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యా శ్రీనివాసులు, సాహితీవేత్తలు మాడభూషి సంపత్ కుమార్, డా.జి.వి.పూర్ణచంద్, కలిమిశ్రీ, గోవిందరాజు సుభద్రాదేవి, శ్రీరామకవచం సాగర్, బీరం సుందరరావు పాల్గొంటారు. సాహితీ సేవామూర్తులకు సత్కారాలు, కవి సమ్మేళనం వుంటుంది.

– చిన్ని నారాయణరావు

అమెరికాలో నిరసన జ్వాలలు

- ట్రంప్, ఎలన్ మస్క్ తీరుకు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు
- టారిఫోన్మాదం, ఉద్యోగాల కుదింపుపై దేశమంతటా ర్యాలీలు
- 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో నిర్వహణ

వాషింగ్టన్ : అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు.

'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

ట్రంప్ నిర్ణయాలపై ఆగ్రహం

యూఎస్‌లోని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై ఆందోళనకారులు నిరసనలు చేశారు. ఇందులో ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌లో భారీ తొలగింపులు, అబార్షన్ ఆంక్షలు, ట్రేడ్ టారిఫ్‌లు, ప్రజాసేవలను నిలిపివేయటం వంటివి ఉన్నాయి. యూఎస్‌లోని యాంకరేజ్ నుంచి అట్లాంట వరకు.. ప్రదర్శనకారులు ట్రంప్ పాలనలో పెరుగుతున్న నిరంకుశత్వం, పడిపోతున్న జీవన ప్రమాణాల గురించి హెచ్చరించే సంకేతాలను ప్రదర్శించారు. "ఈ దారుణమైన పాలన ప్రపంచవ్యాప్తంగా మన మిత్రదేశాలను కోల్పోయేలా చేస్తున్నది. ఇక్కడ స్వదేశంలోని ప్రజలకూ హాని కలిగిస్తోంది" అని నిరసనకారుడు డయాన్ కోలిఫ్రాత్ (64) అన్నారు. ఆయన న్యూహాంప్‌షైర్ నుంచి 100 మందితో కలిసి వాషింగ్టన్‌లో నిరసన తెలియజేసేందుకు రావటం గమనార్హం.

దేశవ్యాప్తంగా నిరసనల వెల్లువ

యూఎస్‌లోని వివిధ ప్రాంతాలు అమెరికా యంత్రాంగానికి వ్యతిరేకంగా నిరసనలతో హోరెత్తాయి. ఇటు మెక్సికో, కెనడా, పలు యూరోపియన్ నగరాల్లోనూ ఆందోళనలు జరిగాయి. 1200కు పైగా ర్యాలీల్లో ఆరు లక్షల మందికి పైగా పాల్గొన్నారని నిర్వాహకులు అంచనా వేశారు. మానహట్టన్‌లోని ఐదో అవెన్యూలో 20 బ్లాక్‌లను నిరసనలు విస్తరించాయి. వాషింగ్టన్ మాన్యుమెంట్‌ను వేలాది మంది చుట్టుముట్టారు. అట్లాంటాలో 20 వేల మందికి పైగా నిరసనల్లో పాల్గొన్నారని పోలీసులు అంచనా వేశారు. " కురుస్తున్న వర్షం, 43 డిగ్రీల ఎండ, తీవ్రమైన గాలి.. ఇప్పటికీ అల్బానీలో వేల సంఖ్యలో నిరసనకారులున్నారు" అని రచయిత రోన్ మార్జ్ పోస్ట్ చేశారు. రిప్రొడక్టివ్ రైట్స్ విషయంలో ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా లాస్ ఏంజెల్స్‌లో మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జెండాలపై నినాదాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఉద్యోగాల కోతను నిరసిస్తూ న్యూయార్క్‌లో నిర్వహించిన భారీ ర్యాలీ

పోర్టుల్యాండ్‌లో నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

మస్క్ నేతృత్వంలోని డోజ్‌పై ఆందోళన

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ నేతృత్వంలో ట్రంప్ సర్కారు ఏర్పాటు చేసిన వివాదాస్పద 'డోజ్' పైనా నిరసనకారులు గొంతెత్తారు. బిలియన్ల మొత్తంలో పన్ను చెల్లింపుదారులు డబ్బు ఆదా అవుతుందని యంత్రాంగం చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెప్పారు. ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ ఒక్కటే.. గతవారం 20 వేల మందికి పైగా కార్మికులను తొలగించింది. "నాకు భయంగా, కోపంగా, దిగ్భ్రాంతికరంగా ఉన్నది. నాకు నా డబ్బు కావాలి. నా ప్రయోజనాలు కావాలి" అని బాల్టిమోర్ దగ్గర సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ హెడ్‌క్వార్టర్ బయట ఆందోళనలో పాల్గొన్న లిండా ఫాల్కావో (65) అన్నారు. అక్కడున్న నిరసనకారులంతా 'ఇదంతా మా డబ్బు' అని ఒక్కసారిగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రపంచదేశాలపై టారిఫ్‌ల గందరగోళం

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల ప్రభావం ఆర్థిక మార్కెట్లను కుదిపివేసింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం గురించి హెచ్చరిస్తున్న ఆర్థికవేత్తలనూ ఇది ఆందోళనకు గురి చేసింది. ట్రంప్ టారిఫ్‌ల నిర్ణయం పైనా నిరసనకారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పలు నగరాల్లో ఆందోళనకారులు రిపబ్లికన్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. "అమెరికాలో జరుగుతున్నది ప్రతీ ఒక్కరి సమస్య. ఇది ఆర్థిక ఉన్మాదం. అతను (ట్రంప్) మనల్ని ప్రపంచ మాంద్యంలోకి నెట్టబోతున్నాడు" అని లండన్‌లో నిర్వహించిన ర్యాలీలో యూఎస్-బ్రిటీష్ ద్వంద్వ పౌరసత్వం కలిగిన లిజ్ చాంబర్లిన్ అన్నాడు.

'గౌరవం, భద్రత, స్వేచ్ఛ.. అందరికీ చెందుతాయి'

బోస్టన్‌లో నిర్వహించిన ఆందోళనల్లో నిరసనకారులను ఉద్దేశిస్తూ మేయర్ మిచెల్ వు ప్రసంగించారు. తమ అమ్మమ్మ, తాతయ్య లాంటి వలసదారులను స్వయంచాలకంగా నేరస్థులుగా భావించే ప్రపంచంలో పెరగొచ్చనే విషయాన్ని తాను అంగీకరించను అని చెప్పారు. మానవ హక్కుల ప్రచార అధ్యక్షురాలు కెల్లీ రాబిన్సన్ వాషింగ్టన్ ర్యాలీలో పాల్గొన్నారు. "మనం చూస్తున్న దాడులు రాజకీయపరమైనవి కావు. అవి వ్యక్తిగతమైనవి. మనకు ఈ అమెరికా వద్దు. మనకు అర్హత ఉన్న అమెరికా కావాలి. ఇక్కడ గౌరవం, భద్రత, స్వేచ్ఛ అనేవి మనలో కొందరికి కావు.. అందరికీ చెందుతాయి" అని ఆమె అన్నారు.

ఇంత పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమైనా.. శ్వేతసౌధం మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నది. ట్రంప్ యంత్రాంగాన్ని సమర్థించుకున్నది. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉన్నదనీ, ఆయన ఎల్లప్పుడూ అర్హులైన లబ్దిదారుల సామాజిక భద్రత, మెడికేర్, మెడికేడ్‌ను రక్షిస్తారని అసిస్టెంట్ ప్రెస్ సెక్రెటరీ లిజ్ హస్టన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు ఉద్యమ నేత దల్లేవాల్ దీక్ష విరమణ

న్యూఢిల్లీ : రైతు ఉద్యమ నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ 132 రోజుల తర్వాత నిరవధిక నిరాహార దీక్షను ఆదివారం విరమించారు. పంటలకు కనీస మద్దతు ధర పై చట్టబద్ధ హామీతో పాటు ఇతర కీలక డిమాండ్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఈ దీక్ష సాగింది. గతేడాది నవంబర్ 26న దల్లేవాల్ ఈ దీక్ష ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టు ఆయనను దీక్ష విరమించుకోవాలని కోరిన మరుసటి రోజు, ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పంజాబ్ రాష్ట్రంలోని ఫతేఘర్ సాహిబ్ జిల్లా సిర్హింద్‌లో జరిగిన 'కిసాన్ మహా పంచాయత్'లో దీక్షను విరమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాన్ని నిశ్శబ్దంగా, శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని శివరాజ్‌సింగ్, రవ్‌నీత్‌సింగ్ కోరిన నేపథ్యంలో దీక్ష విరమిస్తున్నానని ఆయన ప్రకటించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రధానంగా కనీస మద్దతు ధర చట్ట బద్ధత చేస్తూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో ఏర్పాటైన వేదికలో దల్లేవాల్ కీలక నేతగా ఉన్నారు. కేంద్రం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దీక్షలతో పాటు పోరాటం చేశారు. కేంద్ర ప్రభుత్వం జనవరిలో చర్చల కోసం ప్రతినిధులను ఆహ్వానించగా, దల్లేవాల్ తాను దీక్ష చేస్తున్న స్థలంలోనే వైద్య సాయం పొందేందుకు అంగీకరించారు. అయినా ఆయన తన నిరాహార దీక్షను కొనసాగిస్తూవచ్చారు.

మే 4 న సమావేశం : శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్

రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే చర్చలు జరుపుతుందని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్ ద్వారా తెలిపారు. మే 4న ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని ప్రకటించారు. అంతేగాక, దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 132 రోజులపాటు కొనసాగిన దీక్షకు ముగింపు పలికిన దల్లేవాల్ ధైర్యం, పట్టుదల దేశవ్యాప్తంగా రైతుల్లో కొత్త ఉద్వేగం కలిగించింది.

కెనరా బ్యాంక్ Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking
సిండికేట్ Syndicate

గన్నవరం బ్రాంచ్ (6082)
#1-183, మీ సేవ కేంద్రం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). శ్రీ రఘురాం మట్టా, తండ్రి: కాశివిశ్వనాథరావు, డి.నెం. 2-15, రామాలయం దగ్గర, మెయిన్ రోడ్డు, గనగరం బేతుపల్లి, ఖమ్మం-507303. (తనఖాదారు & ఋణగ్రహీత). **(2). శ్రీ రఘురాం మట్టా, తండ్రి: కాశివిశ్వనాథరావు,** (ఆదిత్య హైట్స్), ప్లాటినమ్ ఎంటిటీ, హెచ్. బ్లాక్, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం. 409, చిన్నఅవుటపల్లి-521258. (తనఖాదారు & ఋణగ్రహీత).**(3). శ్రీమతి మట్టా లీలారాణి, భర్త: రఘురాం మట్టా,** డి.నెం. 2-15, రామాలయం దగ్గర, మెయిన్ రోడ్డు, గనగరం బేతుపల్లి, ఖమ్మం-507303. (హామీదారు). **(4). శ్రీమతి మట్టా లీలా రాణి, భర్త: రఘురాం మట్టా,** (ఆదిత్య హైట్స్) ప్లాటినమ్ ఎంటిటీ, హెచ్. బ్లాక్, నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం. 409, చిన్నఅవుటపల్లి-521258. (హామీదారు).
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, గన్నవరం బ్రాంచ్ నుండి శ్రీ రఘురాం మట్టా మరియు శ్రీమతి మట్టా లీలారాణి గార్లు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 164001676761	రూ. 30,00,000/- తేది: 27.12.2021	రూ. 25,71,662/-	11.60%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 27.03.2025 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 25,71,662.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షలు డబ్బై ఒక వేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, జ్యూడిషియల్ గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, చిన్న అవుటపల్లి గ్రామ పంచాయితీ, చిన్న అవుటపల్లి గ్రామం, ఆర్.యస్. నెం.139/2ఎ, 139/2బి నందు APCRDA ఫైల్ నెం. RCC2-660/2014, బిపి. నెం. 111/2015 ద్వారా ఆమోదించిన ప్లాన్ ప్రకారం 14096.96 చ॥గ॥ల స్థలం. హద్దులు: **తూర్పు:** డొంకా & పార్క్, **దక్షిణం:** పొట్లూరి రాజారావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **పడమర:** పొట్లూరి రాజారావు, మంచినేని భవానీ & శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు. పై హద్దులలో 14096.96 చ॥గ॥లు లేదా 11786.468 చ॥మీ॥ల స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 59 చ॥గ॥లు లేదా 49.33 చ॥మీ॥ల స్థలం.
ఐటమ్ నెం. 2: పై ఐటమ్ నెం. 1 లోని (ఆదిత్య హైట్స్) ప్లాటినమ్ ఎంటిటీ పేరున నిర్మించిన హెచ్.బ్లాక్, నాల్గవ అంతస్తులోని **ఫ్లాట్ నెం. 409. హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** ఉమ్మడి వరండా, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశం. నాలుగు హద్దుల మధ్యలోని 983 చ॥అ॥ల ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 246 చ॥అ॥ ఉమ్మడి ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అని అనుషంగిక హక్కులతో. **టైటిల్ హోల్డర్ పేరు:** శ్రీ రఘురాం మట్టా, తండ్రి: కాశివిశ్వనాథరావు

తేది: **29.03.2025**, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

'వక్ఫ్ బిల్లు' నిరసనకారులకు యుపి సర్కార్ నోటీసులు

లక్నో : వక్ఫ్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనల్లో పాల్గొన్న 300 మంది నిరసనకారులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు కోర్టు ముందుకు హాజరుకావాలని, ఒక్కొక్కరు రూ.2 లక్షల బాండ్లు సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు ముజఫర్‌నగర్ ఎస్‌పి సత్యనారాయణ ప్రజాపత్ ఆదివారం తెలిపారు. పోలీసుల నివేదిక ఆధారంగా నగర మేజిస్ట్రేట్ వికాస్ కశ్యప్ ఈ నోటీసులు జారీచేశారు. వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ముజఫర్‌నగర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనల్లో పాల్గొన్నారు. సిసిటివి ఫుటేజ్‌ల ద్వారా 300 మందిని గుర్తించి, వారికి నోటీసులు జారీ చేసినట్లు ఎస్‌పి తెలిపారు. శనివారం వరకూ ఈ సంఖ్య 24గా ఉండగా, ఆదివారం 300కు చేరుకోవడం విశేషం.

పంబన్ వంతెన జాతికి అంకితం

- ప్రారంభోత్సవ సభలో డిఎంకెపై ప్రధాని మోడీ విసుర్లు
- డిలిమిటేషన్‌పై ప్రజల భయాలను తొలగించండి : స్టాలిన్

రామేశ్వరం : తమిళనాడులో ప్రధాన భూభాగాన్ని రామేశ్వరం ద్వీపంతో కలుపుతూ నిర్మించిన పంబన్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మోడీ మాట్లాడుతూ తమిళనాడు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసిందంటూ చెప్పుకొచ్చారు. పనిలో పనిగా రాష్ట్ర ప్రభుత్వంపైనా, అధికార డిఎంకెపైనా ఆరోపణలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి మోడీ సూచించారు. తమిళ భాష కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకునే కొందరు నాయకులు తమ సంతకాలను తమిళంలో చేయకపోవడంపై ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం సంతకాలనైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రతిగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందిస్తూ 'ముందు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రజల్లో నెలకొన్న భయాలను పోగొట్టండి' అంటూ కౌంటర్ ఇచ్చారు.

పంబన్ వంతెన అత్యాధునిక ఇంజినీరింగ్ సాంకేతికతో నిర్మించారు. 110 ఏళ్ల క్రితం నాటి వంతెన స్థానంలో నిర్మించిన ఈ నూతన వంతెనకు 2019 మార్చి 1న శంకుస్థాపన చేశారు. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ నిర్మించిన ఈ వంతెన దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన కావడం విశేషం. దీని పొడవు 2.08 కిలోమీటర్లు. వంతెన ప్రారంభించిన కార్యక్రమంలోనే రామేశ్వరం-తాంబరం మధ్య నూతన రైలును కూడా మోడీ ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో తమిళనాడు -ఆంధ్రప్రదేశ్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారికి కూడా మోడీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మోడీతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తంగం తెన్నరసు పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాల హక్కులు కాలరాయొద్దు : స్టాలిన్

జనాభా నియంత్రణకు విశేష కృషి చేసిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ ద్వారా సీట్లు తగ్గించి మోసం చేయవద్దని ప్రధాని మోడీని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఉదగమండలం ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో ఆధునీకరణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ డిలిమిటేషన్ ప్రక్రియపై తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించాలన్నారు. జనాభాను విజయవంతంగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గకుండా చూడాలన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియపై పార్లమెంట్ సీట్లు తగ్గడంపై మాత్రమే కాకుండా, మా హక్కులు, భవిష్యత్ శ్రేయస్సు గురించి కూడా ఆందోళన కలిగిస్తుందని స్టాలిన్ తెలిపారు. రామేశ్వరంలో జరిగే కార్యక్రమానికి తాను హాజరు కాలేనని మోడీకి ముందుగానే తెలియజేసినట్లు వెల్లడించారు. దేశమంతటికి సామాజిక న్యాయం జరిగేలా డిఎంకె కృషి చేస్తోందని స్టాలిన్ తెలిపారు. డిఎంకె ఎంపీలు నియోజకవర్గం, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న చర్యలను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కాబట్టే, తమిళనాడుకు పార్లమెంట్ సీట్ల సంఖ్యను తగ్గించడానికి కుట్ర పన్నుతున్నారని స్టాలిన్ విమర్శించారు. ఈ 'డిలిమిటేషన్' కుట్రకు వ్యతిరేకంగా గళం విప్పిన తొలి రాష్ట్రం తమిళనాడేనని ఆయన పేర్కొన్నారు.

మైనారిటీలు.. అణగారిన వర్గాలే టార్గెట్

- వారికి వ్యతిరేకంగా పలు ద్వేషపూరిత ప్రసంగాలు
- సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎ.ఎస్ ఓకా ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లోని మైనారిటీలు, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా అనేక ద్వేషపూరిత ప్రసంగాలు ఉంటున్నాయని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎ.ఎస్ ఓకా అన్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చే ద్వేషపూరిత ప్రసంగ కేసులలో ఎక్కువ ఇవే ఉంటున్నాయని చెప్పారు. మత, కుల పరంగా మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ) వంటి అణగారిణ వర్గాలకు వ్యతిరేకంగా ఇలాంటి ప్రసంగాలు ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొలంబియా లా స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన వర్చువల్ మోడ్‌లో పాల్గొని, ప్రసంగించారు. "75 ఏండ్ల రాజ్యాంగ వేడుకల కార్యక్రమాన్ని ఈ ఏడాది జనవరి 26న జరుపుకున్నాం. 75 ఏండ్ల తర్వాత కూడా విద్వేష ప్రసంగాలకు సంబంధించిన అనేక సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రసంగాలు ఎక్కువగా మత, కుల పరంగా మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు వంటి అణగారిన వర్గాలపై ఉంటున్నాయి. మతపరంగా మైనారిటీలపై చేస్తున్న ద్వేషపూరిత ప్రసంగాలు, వారిపై దాడులు జరిపేలా మెజారిటీ సభ్యులను రెచ్చగొడుతున్న సందర్భాలు భారత్‌లో ఉన్నాయి" అని ఆయన అన్నారు. రాజకీయ కారణాలతో జరిగే ద్వేషపూరిత ప్రసంగాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రసంగాలు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. భారత్‌లో వీటిపై అధ్యయనం జరుపుతున్నవారు ద్వేషపూరిత ప్రసంగాలకు రాజకీయ కారణాలుంటాయని చెప్పగలరని తెలిపారు. రాజకీయ ప్రయోజనాలు, ఓట్లు పొందటం కోసం కొందరు రాజకీయ నాయకులు ఇలాంటి ప్రసంగాలు చేస్తుండొచ్చని ఆయన అన్నారు. రాజకీయ శక్తులు ద్వేషపూరిత ప్రసంగాలను వాడుకోవటం ఆందోళనకరమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో అసమ్మతి హక్కు, నిరసనలు కీలకమని జస్టిస్ ఓకా అన్నారు. ద్వేషపూరిత ప్రసంగాలపై ప్రజల్లో అవగాహన కల్పించటం అసలైన సవాల్ అని ఆయన తెలిపారు. "మనం సోదరభావాన్ని కాపాడుకోగలిగితే.. సోదరభావం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించగలుగుతాం. ద్వేషపూరిత ప్రసంగాలు చాలా తగ్గుతాయి. ఈ విద్య చాలా ముఖ్యం" అని ఆయన చెప్పారు.

మీ వయసు కూడా గతం కంటే పెరిగింది !

- మోడీకి చిదంబరం కౌంటర్

చెన్నయ్ : తమిళనాడుకు గత యుపిఎ ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు ఇస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు పి.చిదంబరం ఖండించారు. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరిగినప్పుడు ఖర్చులు, కేటాయింపులు కూడా పెరుగుతాయని, ఈ విషయం ఆర్థిక శాస్త్ర విద్యార్థులను అడిగినా చెబుతారని, ఈ మాత్రం కూడా ప్రధానికి తెలియదా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. 'గతం కంటే మీ వయసు కూడా పెరిగింది. నిధులు పెంచామనడం కాదు..దేశ జిడిపిలో ఎంత శాతం కేటాయించారనేది ముఖ్యం' అని ఆయన పేర్కొన్నారు. 'ప్రధానితో సహా కేంద్రమంత్రులు 2004-14తో పోలిస్తే.. 2014-24 మధ్య కాలంలో తమిళనాడుకు అధికంగా నిధులు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని ప్రధాని చెప్పారు. ఫస్టియర్ ఎకానమీ విద్యార్థిని అడగండి. 'ఎకానమీ మ్యాట్రిక్' ఎప్పుడూ గతేడాది కంటే ఎక్కువగానే ఉంటుందని చెబుతారు. జిడిపి గతంలో కంటే ఇప్పుడు పెరిగింది. కేంద్ర బడ్జెట్ మొత్తం మునుపటి కంటే పెరుగుతుంది. ప్రభుత్వ మొత్తం ఖర్చులూ అంతే. మీ వయసు కూడా గతేడాది కంటే పెరిగింది. అంకెల పరంగా ఆ సంఖ్య పెద్దగానే కనిపించి ఉండొచ్చు. అంతేకానీ, జిడిపి పరంగా లేదా మొత్తం వ్యయ నిష్పత్తి పరంగా అది ఎక్కువగా ఉందా?' అని చిదంబరం సోషల్ మీడియాలో ప్రశ్నించారు. రామేశ్వరంలో పాంబన్ వంతెనను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ తమిళనాడుకు కేంద్రం గతంలో కంటే నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారంటూ ఆరోపించారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ కోటం వినోద్ కుమార్ రెడ్డి, తండ్రి: కె.రమణా రెడ్డి, డోర్ నెం: 1-73, రాచయ్యపేట, గోపవరం, గోపవరం ప్రాజెక్ట్ సైట్, వై.ఎస్.ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516233. **2. శ్రీమతి బోడేపూడి శారద,** భర్త: శ్రీ వెంకటరావు, ఫ్లాట్ నెం: 505, 5వ అంతస్తు, డోర్ నెం: 2-29, సాయి నివాస్ అపార్ట్‌మెంట్, వేల్పూర్ రోడ్డు, గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కోటం వినోద్ కుమార్ రెడ్డి కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.06-09-2021**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.
షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గూడవల్లి గ్రామం మరియు గ్రామపంచాయితీ, సాయి నివాస్ అపార్ట్‌మెంట్‌లోని మూడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం:406 యొక్క మొత్తం భాగం 1022 చ.అ.లు (800 చ.అ.ల ప్లింత్ ఏరియా & 222 చ.అ.ల కామన్ ఏరియా) మరియు 140 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, డి.నెం.2-136లో 1923 చ.గ.లు లేదా 1607.87 చ.మీ.లలో (పాత ఆర్.ఎస్.నెం: 42/4, ప్రస్తుత ఆర్.ఎస్.నెం: 42/3సి) నిర్మించబడింది, ఇది 54.25 చ.గ.లు లేదా 45.360 చ.మీ.ల విభజించబడని ఉమ్మడి వాటాకు హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** సాధారణ కారిడార్ మరియు మెట్లు, **ఉత్తరం:** శూన్యాకాశము మరియు లిఫ్ట్. ఎస్.ఆర్.ఓ గుణదల వద్ద తేది.03.12.2018, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7821/2018 ప్రకారం. గూగుల్ కోఆర్డినేట్స్: 16.508113, 80.7511030.
తేది: 27-03-2025 **ప్రదేశము: విజయవాడ** — **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1.ఏ) మెస్సర్స్ శ్రీ హనుమాన్ లారీ రోడ్ లైన్స్, డి.నెం: 16-423/2, జెడ్.పి హై స్కూల్ దగ్గర, మెయిన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. **1.బి) శ్రీ చల్లగుండ్ల సైదయ్య (ప్రొప్రయిటర్),** తండ్రి: సి. హెచ్. కృష్ణమూర్తి, డి.నెం: 16-423/2, జెడ్.పి హైస్కూల్ దగ్గర, మెయిన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. **(ఋణగ్రహీతలు). 2. ఎ) శ్రీమతి చల్లగుండ్ల ధనలక్ష్మి,** భర్త: శ్రీ చల్లగుండ్ల సైదయ్య, డి.నెం: 16-423/2, జెడ్.పి హైస్కూల్ దగ్గర, మెయిన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. **2. బి) శ్రీ చల్లగుండ్ల శ్రీనివాసరావు,** తండ్రి: శ్రీ సి. అంతయ్య, డి.నెం: 16-445/1, గంగమ్మ గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. **2. సి) శ్రీ బండ్ల నాగేశ్వరరావు,** తండ్రి: శ్రీ బి. హనుమయ్య, డి.నెం:7-246, గంగ మహల్ దగ్గర, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. **(హామీదారులు).**
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి చల్లగుండ్ల ధనలక్ష్మి కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.16-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.24-11-2023**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.16-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.
షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ, పోలీస్ స్టేషన్ రోడ్డు ఎదురుగా, డి.నెం.228, డోర్.నెం.16-389లో 145.20 చ.గ.లు లేదా 121.96 చ.మీ.లలో సెమీ అర్బన్ నివాస ఖాళీ భూమి శ్రీమతి చల్లగుండ్ల ధనలక్ష్మి గారికి చెందినది **హద్దులు: తూర్పు:** విక్రేత స్థలం ఆస్తి, **దక్షిణం:** ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** సంగని మీరాసాహెబ్ గారి ఇల్లు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.719/2020, తేది: 10.02.2010 ప్రకారం ఎస్.ఆర్.ఓ పిడుగురాళ్ళ.
తేది: 24-03-2025 **ప్రదేశము: విజయవాడ** — **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

గమ్యం



బామ్మ దగ్గర
కాసేపు
తాతయ్య దగ్గర
కాసేపు
అమ్మదగ్గర
కాసేపు
గడిపే సమయం ఏది?

ఈనాటి పిల్లలకు
అమ్మ గోరుముద్దలు
తిని ఎన్నాళ్ళయిందో
అస్సలు గోరుముద్దలు
ఎలా ఉంటాయో
తెలిస్తే కదా

చందమామను చూపిస్తూ
బువ్వ తినిపించే అమ్మలేరి
చందమామ ఎలా
ఉంటుందో
తెలిస్తే కదా
ఇక వెన్నెల చల్లదనం
గురించి మరచిపోవాలి

పుట్టుకతోనే
పిల్లలు ఇంజనీర్లు
డాక్టరులయిపోవాలి
గర్భస్థ శిశువుగా
ఉన్నప్పుడే ఎడ్మిషన్
తీసుకొనే రోజులొచ్చాయి
తల్లిదండ్రుల కళ్ళనిండా
డాలరు స్వప్నాలు

అమెరికా ఆలోచనలు
చదువులు
పిల్లలకు శాపమా
ర్యాంకులు
మార్కులే లోకమా

పాఠశాలలే
చెరసాలలా
సూర్యోదయం చూడరు
చంద్రోదయం చూడరు
ఈ రెండూ చూడకుండానే
జీవితం సాగిపోతుంది

అందం లేదు
ఆనందం లేదు
ఆహ్లాదం లేదు
అనురాగం లేదు
ఆత్మీయ పలకరింపు లేదు
నేటి పిల్లల గమ్యం
ఎటువైపు?

– మంకుశ్రీను,
93447 100598.

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న పండ్ల బొమ్మలను అంకెలుగా గణించి లెక్కచేశాం. చివరి వరుస సమాధానం మీరు రాబట్టండి చూద్దాం.

జవాబు : 10



నేను గీసిన బొమ్మ

సిహెచ్.మధుశ్రీ,
8వ తరగతి,
ఎంపియుపిఎస్, నేలపోగుల,
పశ్చిమ గోదావరి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వేసవిలో ఆరోగ్యం కోసం...

ఏడాది పొడవునా వివిధ కాలాల్లో పండ్లు, ఫలాలను ప్రకృతి మనకు అందించింది. వేసవిలో లభించే రకరకాల పండ్లు కూడా మనకెంతో మేలు చేస్తాయి. వాతావరణంలోని అధిక ఉష్ణోగ్రతలకు శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటం, జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేయటం.. ఇలా పలు రకాలుగా ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈకాలంలో లభించే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే ఎంతోకొంత ఉపశమనం పొందొచ్చు. పండ్లుగా తినటమే కాకుండా రసాలు (జ్యూసులు)గా కూడా వీటిని తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుంది.

బొప్పాయి, జామ, ఆపిల్, ద్రాక్ష, మామిడి, పుచ్చకాయ వంటివి మార్కెట్లో ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి. పండ్లలో బెటాకెరోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్–సి, పొటాషియం, విటమిన్–బి కలిగివుండటం వల్ల శరీరానికి కావాల్సిన వ్యాధి నిరోధక శక్తి సమకూరుతుంది. మంచి ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. పుల్లని నిమ్మ, నారింజ పండ్లలో విటమిన్–సి అధికంగా ఉంటుంది. పండ్లుగానూ, జ్యూస్‌లుగానూ కూడా వీటిని తీసుకోవచ్చు. జ్యూస్ కన్నా పండ్లను నేరుగా తీసుకోవటం మంచిది. పండ్లలో ఎక్కువశాతం విటమిన్లు, మినరల్స్, ఫైబర్లు, ఫ్లావానోయిడ్స్ ఉంటాయి. జ్యూస్ చేసేటప్పుడు తొక్కను తీసేస్తుంటాం. అలాంటపవిడు వాటిలో ఉండే ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తగ్గిపోతాయి. పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, ఫాయిటో స్టేరోల్స్, ఫ్లావనోయిడ్స్ వంటివి శరీర ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. అదే జ్యూస్ అయితే ఈ ఫాయిటోకెమికల్స్ పండ్ల తొక్కలోనే ఉండిపోతాయి.

కర్బూజా : నీటిశాతం అధికంగా ఉండే పండ్లలో కర్బూజా ముఖ్యమైనవి. దీన్ని తినడం వల్ల ఇందులో ఎక్కువగా ఉండే నీరు శరీరంలోకి చేరి..చెమట రూపంలో కోల్పోయిన నీటిశాతాన్ని తిరిగి భర్తీ చేస్తుంది. ఈ పండు రక్తపోటుని అదుపులో ఉంచటంతోపాటు ఆస్తమా దరి చేరకుండా కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

కివీ : పోషకాలు ఎక్కువగా నిక్షిప్తమే ఎండా కాలంలో లభ్యమయ్యే మరో పండు కివీ. ఇందులో అధికంగా ఉండే విటమిన్లు సి, ఇ, పొటాషియం, ఫైబర్ వంటివి శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

ఆప్రికాట్ : పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్,ఫైబర్‌తోపాటు విటమిన్ సి వంటి పోషకాలు అధికంగా లభించే మరో పండు ఆప్రికాట్. ఎండు ఆప్రికాట్ శరీరంలో ద్రవాల స్థాయిలు తగ్గకుండా చేయడంతోపాటుగా మలబద్దకం వంటి పలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గించటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. జ్వరం, రక్తహీనత, చర్మ సమస్యలు మొదలైనవి దరిచేరకుండా కాపాడుతుంది.

పుచ్చకాయ : వేసవిలో శరీరానికి ఉపశమనం కల్పించేవాటిలో పుచ్చకాయలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి. ఇందులో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని తినటం వల్ల డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. కాయను ముక్కలుగా చేసి తినొచ్చు. లేదా డ్రింక్‌గా తయారుచేసుకుని తాగొచ్చు. వేసవిలో దీనిని బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా పిలుస్తుంటారు. బీటా కెరోటిన్, పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలతోపాటు విటమిన్ సి కూడా ఈ పండులో సమృద్ధిగా ఉంటుంది. ఇవన్నీ శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించటంలో సహాయపడతాయి.



అనాస : జీర్ణశక్తిని పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన పండు అనాస. వీటిలో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ కారణం. ఎన్నో రకాల ఖనిజాలు, విటమిన్లు దాగున్నాయి. వీటిలో ఎక్కువమొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం పలు వ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి.

ఇవే కాకుండా బ్లూ బ్రెర్రీ, బ్లాక్ బెర్రీ, స్ట్రా బెర్రీ వంటి పండ్లలో ఫైటో కెమికల్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చడానికి తోడ్పడతాయి. శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరిగేలా చేయడంతోపాటు..క్యాన్సర్, గుండె సంబంధిత సమస్యలు రాకుండా నివారించడంలో కూడా సహాయపడతాయి.

పచ్చి మామిడి రసం : పచ్చిమామిడిని కూడా ముక్కలుగా కోసి తినొచ్చు. లేదా మిక్సీలో వేసి రసంలా చేసి తాగొచ్చు. ఇది కూడా వేసవి తాపాన్ని తగ్గించేసి శరీరానికి శక్తి నిస్తుంది. దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉండొచ్చు. టిఫిన్ లేదా భోజనం ఒకవేళ ఆలస్యమైనా రోజంతా అలసట రాకుండా ఉంటుంది. ప్రస్తుతం చిన్నరసాలు, బంగినిపల్లి మామిడిపండ్లు మార్కెట్లోకి వ

మామిడిపండ్లు : వేసవిలో లభించే పండ్లలో అతి ముఖ్యమైనవి మామిడి పండ్లు. పెద్ద రసాలు, చిన్నరసాలు రసంతో అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. మామిడిలో ఎక్కువగా ఉండే విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. మామిడి పండ్లలో ఎక్కువగా ఉండే ఫైబర్, బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా అవసరం. ముంతమామిడి, తోతాపురి, హిమాపసంద్ వంటి పచ్చికాయలు కూడా ఆరోగ్యానికి బాగా మేలు చేస్తాయి.

మ్యాంగో లస్సీ : ఇప్పుడిప్పుడే మామిడి పండ్లు మార్కెట్లోకి వచ్చేస్తున్నాయి. పండిన రసం కాయల నుంచి రసాన్ని తీసి లస్సీలా కూడా తాగేయొచ్చు. ఇది నార్మల్ లస్సీ కంటే కాస్తా డిఫరెంట్‌గా ఉంటుంది. పెరుగు కూడా కలుపుకోవచ్చు. ఈ రెండింటి కలయిక అద్భుతంగా ఉంటుంది.

కోల్డ్ కాఫీ, టీ: చాలామంది ప్రతిరోజూ కాఫీ తాగుతుంటారు. ప్రతిసారీ హాట్ కాఫీ తాగేబదులుగా ఈ సీజన్‌కు తగ్గట్టుగా కోల్డ్ కాఫీ తాగటం కూడా మంచిదే. మనసు ప్రశాంతంగా హాయిగా ఉంటుంది. టీ కూడా అంతే. చల్లగా కూడా తీసుకోవచ్చు. పాలు లేకుండా డికాషన్‌లో నిమ్మరసం వేసి దానిని చల్లబరిచి తీసుకోవచ్చు. తద్వారా అలసట కూడా తగ్గుతుంది.

లస్సీ : పెరుగుతో చేసిన లస్సీ కూడా మంచి రీఫ్రెషింగ్ డ్రింక్‌గా చెబుతారు. దీనిని తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. ఎంత వేడిగా ఉన్నా కాస్తా లస్సీ తాగితే చాలా రిలాక్స్‌గా ఉంటుంది.

కొబ్బరి బోండాం : సమ్మర్‌లో మరో హెల్దీ డ్రింక్‌గా కొబ్బరి బోండాంను చెబుతుంటారు. వేసవి తాపాన్ని తట్టుకోవటానికి రోజుకు ఒక గ్లాస్ కొబ్బరినీటిని తీసుకుంటే మంచిది. దీనివల్ల అందులోని ఎలక్ట్రోలైట్స్ మన శరీరానికి అందుతాయి.

నిమ్మనీరు : ఎండాకాలంలో తప్పకుండా తాగాల్సిన నీరు నిమ్మరసం. ఈ రసాన్ని నీటిలో పిండి కొద్దిగా ఉప్పు, కొద్దిగా పంచదార వేసి షర్బత్‌లా తీసుకోవచ్చు. చక్కటి ఉపశమనం శరీరానికి వస్తుంది.

చెరకు రసం : చెరకును ముక్కలుగా కట్ చేసి నమలొచ్చు. మిషన్ ద్వారా చెరకు రసం కూడా తీసి తాగొచ్చు. దీనిని తీసుకోవటం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. వేడికారణంగా అలసిన శరీరానికి దీనివల్ల ఉపశమనం లభిస్తుంది. చెరకు రసాన్ని కూడా బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా చెబుతారు.

నేటికీ డోలీ మోతే శరణ్యం

- గిరి శిఖర గ్రామాలకు రహదారులు కరువు
- కొన్నిచోట్ల శంకుస్థాపనలకే పరిమితం
- ఆస్పత్రికి చేరేలోపే మృతి చెందిన ఘటనలు
- నేడు అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన

ప్రజాశక్తి– యంత్రాంగం

'డోలీ రహిత ఆంధ్రప్రదేశ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామన్న ప్రభుత్వ మాట ఆచరణకు ఆమడదూరంలో ఉంది. ఉత్తరాంధ్రలోని కొన్ని గిరిశిఖర గ్రామాలకు, గిరిజన గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యం లేదు. కొన్నిచోట్ల రోడ్ల నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైంది. ఇంకొన్నిచోట్ల పనులు అసంపూర్తిగా నిల్చిపోయాయి. దీంతో, అత్యవసర పరిస్థితుల్లో డోలీ మోతలు తప్పడం లేదు. మైదాన ప్రాంత జిల్లాల్లోని కొన్ని నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాల్లోనూ ఈ పరిస్థితి ఉంది. సకాలంలో వైద్యం అందక మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. మృతదేహాలను డోలీ మోతతో తీసుకెళ్లాల్సి వస్తోంది. అయినా, పాలకుల్లో చలనం ఉండడం లేదు. గిరిశిఖర ప్రాంతాల్లో రోడ్లకు పెద్దపీట వేస్తామని గత డిసెంబర్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం చెప్పింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ బల్లగరువు గ్రామంలో డిసెంబర్ 22న పర్యటించి జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మూడు నెలలు కావొస్తున్నా రోడ్ల పరిస్థితిలో పెద్దగా మార్పులేదు. ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. పినకోట పంచాయతీ పరిధిలోని కొండ శిఖర గ్రామాలైన బల్లగరువు, గుమ్మంతి, మద్రేబు, తునిసిబు, పందిరి మామిడి, సలిబంగు ప్రాంతాలకు రోడ్లు వేయాల్సి ఉంది. ఆయా గ్రామాల్లో ఆదిమ జాతి పివిటిజి తెగకు చెందిన సుమారు రెండు వేల జనాభా నివసిస్తోంది. అక్కడి గర్భిణులను, బాలింతలను, వ్యాధిగ్రస్తులను పినకోట, హుకుంపేట మండలం ఉప్ప ప్రభుత్వాస్పత్రులకు తరలించేందుకు డోలీ మోతలే దిక్కవుతున్నాయి. కొండ కోనల మధ్య వర్షాకాలలో ఈ డోలీ మోతలు మరింత కష్టతరంగా మారుతున్నాయి. సకాలంలో సరైన వైద్యం అందక కొండతాబేలు చిలకమ్మ రెండు నెలల క్రితం మృతి చెందారు. రోడ్డు సదుపాయం ఉంటే ఆమె బతికేది. పెద్దకోట పంచాయతీ నక్కులమామిడి, టెంకలబంధ. చింతలపాలెం, జీనబాడు పంచాయతీ పాలబంద, బెంబి, వలసగరు గ్రామాల గిరిజనులదీ ఇదే దుస్థితి. ఆయా గ్రామాలవారు డోలీ సహాయంతో కొండ కోనల నడుమ అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల కేంద్రంలోని ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. గుమ్మ పంచాయతీవాసులదీ ఇదే పరిస్థితి. సకాలంలో వైద్యం అందక మలేరియాతో ఆరేళ్ల చిన్నారి కొద్ది నెలల క్రితం మృతి చెందింది. ఎన్ఆర్.పురం పంచాయతీ పెదకోనెల, నాయుడు వలసలకు నేటికీ రోడ్డు సదుపాయం లేదు. రొంపల్లి పంచాయతీలోని ఎనిమిది గ్రామాల గిరిజనులు ఆస్పత్రులు, ఇతర అవసరాలకు విజయనగరం జిల్లా మెంటాడకు డోలీ మోతల్లోనే వెళ్లాల్సి వస్తోంది. సకాలంలో వైద్యం అందక మూడు నెలల క్రితం సార కొత్తయ్య మృతి చెందారు. ఎనిమిది కిలోమీటర్ల దూరం మృతదేహాన్ని డోలీలోనే తరలించాల్సి వచ్చింది. కొత్తూరు, బూసిపాడు, టెంకబుడ్డి, కారే గుడ్డి, కివర్ల పంచాయతీ పరిధి కోతికపుట్టు, జగడాల మామిడి వాసులదీ ఇదే పరిస్థితి. అరకులోయ, కొయ్యూరు, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, గూడెంకొత్తవీధి, చింతపల్లి, పెదబయలు మండలాల పరిధిలోని పలు ఆదివాసీ గ్రామాలకు డోలీ మోతలే శరణ్యమవుతున్నాయి.

అల్లూరి జిల్లా జగడలమామిడి కల్వర్టుపైనుంచి డోలీ మోతతో బాలింతను తీసుకెళ్తున్న కుటుంబీకులు (ఫైల్)

అనకాపల్లి జిల్లాలో..

అనకాపల్లి జిల్లా మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల్లోని నాన్ షెడ్యూల్డ్ గ్రామాలవాసులు తమకు రోడ్డు సదుపాయం కల్పించాలని వేడుకుంటున్నారు. శంకరం పంచాయతీలోని తాడివలస, గొప్పూరు, రాయిపాలెం, రాజంపేట, వెలగలపాడు, కొత్తవలస, మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కొత్తవలస, తాడివలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది. ఎన్నికల సమయంలో వీటిపై హామీలు ఇవ్వడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడం షరామామూలైంది. దీంతో, డోలీ మోతలే దిక్కవుతున్నాయి. గొట్టివాడ, నుండి కొత్తవలస, వెలగలపాడు, తాడివలస మీదుగా రాయిపాలెం, రాజంపేట మీదుగా కృష్ణంపాలేనికి తారురోడ్డు వేస్తే గిరిజనుల కష్టాలు తీరుతాయి. గతేడాది కొత్తవలస గెడ్డ దాటలేక 108 వచ్చేలోపే అనారోగ్యంతో ఉన్న మహిళ మృతి చెందారు. తాడివలస గెడ్డ మధ్యలోనే గర్భిణి ప్రసవించింది. తాడిపర్తి, కోనాం, చింతలపూడి, గర్సింగి పంచాయతీల్లోని గిరి గ్రామాలు నేటికీ రోడ్డు సౌకర్యానికి నోచుకోలేదు.

ఉత్తర్వులు మాత్రం జారీ

ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా అల్లూరి జిల్లాలోని 265.16 కిలోమీటర్ల పొడవున 71 రహదారుల నిర్మాణానికి రూ.246.16 కోట్లు మంజూరు చేస్తూ డిసెంబర్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆచరణలో రోడ్డు పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం డుంబ్రిగుడ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యంలో తమ సమస్యలపై దృష్టి సారించాలని ఆదివాసీలు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యంలో...

పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు, పాచిపెంట, కొమరాడ, కురుపాం, సీతంపేట మండలాల్లోని గిరిశిఖ గ్రామాలకు రోడ్డు సౌకర్యాల్లేక డోలీ మోతలు తప్పడం లేదు. ఈ గ్రామాల్లో కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. ఇటీవల తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న సాలూరు మండలం బొడ్డపాడు గిరి శిఖర గ్రామానికి చెందిన సీదరపు నాగేశ్వరరావు అనే గిరిజనుడ్ని పది కిలోమీటర్లు డోలీ మోతతో జిల్లేడువలస వరకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి ఆటోలో సాలూరు ఏరియా ఆస్పతికి తరలించారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట, మెంటాడ మండలాల్లోనూ డోలీ మోతలు తప్పడం లేదు. ఈ మండలాల్లోని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం అంతంతమాత్రంగా ఉంది. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన ఎస్.కోట పంచాయతీ రేగపుణ్యగిరి గిరిజన గ్రామ వార్డు సభ్యులు సేందేరి అర్జున్‌ను చికిత్స నిమిత్తం సుమారు ఐదు కిలోమీటర్లు డోలీపై ఎస్.కోట తీసుకొచ్చి వైద్యం అందించారు.

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలానికి చెందిన మహిళను డోలీలో గెడ్డ దాటిస్తున్న కుటుంబీకులు (ఫైల్ ఫొటో)

శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో...

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని కోతంగూడ నుంచి గొట్టిపల్లికి ఒక కిలోమీటరు వరకు నడక దారి మాత్రమే ఉంది. గొట్టిపల్లి పంచాయతీ డెప్పిగూడ గ్రామం నుంచి అడ్డంగి పంచాయతీ దిగువముల్లులగూడ గ్రామ జంక్షన్ వరకు మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మెళియాపుట్టి మండలం దబ్బగుడ్డి, పెద్ద కేదారి గ్రామాలకు డమరు వరకు నడక దారి మాత్రమే ఉంది. హిరమండలం మండలం పెద్దగూడ పంచాయతీ పాండ్రమాను గూడ గ్రామం నుంచి గొలుసు మానుగూడ గ్రామం వరకు మధ్యలో 300 మీటర్లు రోడ్డు అసంపూర్తిగా ఉంది. హిరమండలం మండలం మర్రిగూడ పంచాయతీ నుంచి గొట్టిపల్లి పంచాయతీ పంచాయతీలోని చీపురుపల్లి గ్రామం వరకు రెండు కిలోమీటర్ల వరకు ఇదే పరిస్థితి ఉంది. దీంతో, ఆ గ్రామాల వారికి డోలీ మోతలు తప్పడం లేదు.

గుజరాత్ హ్యాట్రిక్

- వరుసగా మూడో గెలుపుతో రెండో స్థానంలోకి
- సన్‌రైజర్స్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు
- నాల్గో ఓటమితో హైదరాబాద్ నిరాశ

హైదరాబాద్: సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను గుజరాత్ జెయింట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రివిస్ హెడ్‌లను త్వరగా పెవీలియన్‌కు చేర్చడంలో సఫలమైన సిరాజ్.. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్న అంకిత్ వర్మతోపాటు సిమ్రన్‌జీత్‌లను ఔట్ చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులకే పరిమితమైంది. అనంతరం గుజరాత్ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(61నాటౌట్), సుందర్(49), రూథర్ఫోర్డ్ (35నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. తొలుత గుజరాత్ బౌలర్లు సిరాజ్‌కి తోడు ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోరు. హెన్రిచ్ క్లాసెన్ 27, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 22 నాటౌట్ (9 బంతుల్లో), అనికేత్ వర్మ 18, ఇషాన్ కిషన్ 17 పరుగులు చేశారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18) మరోసారి విఫలం కాగా... లోయరార్డర్‌లో వచ్చిన కమిందు మెండిస్ 1 పరుగుకే వెనుదిరిగాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4 వికెట్లతో రాణించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)తెవాటియా (బి)సిరాజ్ 18, హెడ్ (సి)సాయి సుదర్శన్ (బి)సిరాజ్ 0, ఇషాన్ కిషన్ (సి)ఇషాంత్ (బి)ప్రసిధ్ 17, నితీశ్ రెడ్డి (సి)రషీద్ ఖాన్ (బి)సాయి కిషోర్ 31, క్లాసెన్ (బి)సాయి కిషోర్ 27, అంకిత్ వర్మ (ఎల్‌బి)సిరాజ్ 18, కమిందు మెండీస్ (సి)సాయి సుదర్శన్ (బి)ప్రసిధ్ 1, కమిన్స్ (నాటౌట్) 22, సిమ్రన్ జీత్ సింగ్ (బి)సిరాజ్ 0, షమీ (నాటౌట్) 6, అదనం 4. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 152పరుగులు. **వికెట్ల పతనం:** 1/9, 2/38, 3/50, 4/100, 5/105, 6/120, 7/135, 8/135 **బౌలింగ్:** సిరాజ్ 4-0-17-4, ఇషాంత్ 4-0-53-0, ప్రసిధ్ 4-0-25-2, రషీద్ 4-0-31-0, కిషోర్ 4-0-24-2.

గుజరాత్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి)అంకిత్ వర్మ (బి)షమీ 5, శుభ్‌మన్ (నాటౌట్) 61, బట్లర్ (సి)క్లాసెన్ (బి)కమిన్స్ 0, సుందర్ (సి)అంకిత్ వర్మ (బి)షమీ 49, రూథర్ఫోర్డ్ (నాటౌట్) 35, అదనం 3. (16.4ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 153పరుగులు. **వికెట్ల పతనం:** 1/15, 2/16, 3/106 **బౌలింగ్:** షమీ 4-0-28-2, కమిన్స్ 3.4-0-26-1, సిమ్రన్‌జీత్ సింగ్ 1-0-20-0, ఉనాద్కట్ 2-0-16-0, అన్సారి 4-0-33-0, కమిందు 1-0-12-0, అభిషేక్ 1-0-18-0.

ఐపిఎల్‌లో నేడు
ముంబయి × బెంగళూరు
వేదిక: ముంబయి; రాత్రి 7.30గం॥లకు

పస లేని బ్యాటింగ్!

సూపర్‌కింగ్స్‌కు కొత్త కష్టాలు • సొంతగడ్డపై తేలిపోతున్న వైనం

ఐదుసార్లు చాంపియన్, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టు చెన్నై సూపర్ కింగ్స్. ఫ్రాంఛైజీ లీగ్‌లో నిలకడగా ఆడే జట్టుగా సూపర్‌కింగ్స్ పేరు గడించింది. సూపర్‌కింగ్స్ విజయాల్లో చెపాక్ కోట పాత్ర కీలకమైనది. కొన్ని ఫ్రాంఛైజీలు చెపాక్‌లో సూపర్‌కింగ్స్‌పై విజయం కోసం ఏకంగా 15-17 ఏళ్లు ఎదురుచూడాల్సి వచ్చిందంటేనే ఆధిపత్యం ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్18లో సూపర్ కింగ్స్ కథ మారుతోంది. కంచుకోట చెపాక్‌లో వరుస పరాజయాలు చవిచూడగా.. బ్యాటింగ్‌లో ఎన్నడూ లేని ఒత్తిడి ఎదుర్కొంటుంది.

ఐపీఎల్18లో ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు మ్యాచులు ఆడింది. సొంతగడ్డ చెపాక్‌లో మూడు మ్యాచులు ఆడగా.. రెండింట పరాజయం పాలైంది. గువహటిలో ఆడిన మ్యాచ్‌లో భంగపాటుకు గురైంది. సూపర్‌కింగ్స్ ఐపీఎల్‌లో నిలకడగా రాణించడానికి ముఖ్య కారణాల్లో చెపాక్ స్టేడియం ఒకటి. చెపాక్‌లో ఏడు మ్యాచుల్లో వీలైనన్ని ఎక్కువ విజయాలు సాధించటం సూపర్‌కింగ్స్ స్టయిల్. ప్రత్యర్థి గడ్డపై 2-3 విజయాలు సాధిం చినా.. సొంతగడ్డపై తిరుగులేని రికార్డుతో ప్లే ఆఫ్స్‌లో కచ్చితంగా చోటు సాధిం చగల పటిష్ట స్థితిలో ఉండటం సూపర్‌కింగ్స్ ప్రత్యేకత. ఈ సీజన్లో సూపర్‌కింగ్స్ కంచుకోట బద్దలవుతోంది. మ్యాజిక్ చేస్తారని ఆశించిన స్పిన్నర్లు, యువ బ్యాటర్లు అంచనాలను అందుకోవటం లేదు. ఫలితంగా హ్యాట్రిక్ పరాజయాలతో సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసుకు దూరమయ్యే ప్రమాదంలో పడింది.

బ్యాటింగ్‌లో పవర్ ఏదీ? : చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటింగ్ లైనప్‌లో అసలు దూకుడు లేదు. సీజన్ ఆరంభం ముంగిట ఆటగాళ్ల వేలంలోనే సూపర్‌కింగ్స్ బ్యాటింగ్ బలహీనత సుస్పష్టం. చెపాక్‌లో స్పిన్ అనుకూలిత పిచ్‌పై మాయ చేయగల స్పిన్నర్లు నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్ కోసం సూపర్‌కింగ్స్ యాజమాన్యం కోట్లు ఖర్చు చేసింది. కానీ ఈ క్రమంలో బ్యాటింగ్‌లో అవసరమైన ధనాధన్ మంత్ర లోపించింది. రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, శామ్ కరణ్‌లు మంచి ఆటగాళ్లే. కానీ టీ20 క్రికెట్‌లో ధనాధన్ బ్రాండ్ క్రికెట్ ఆడిన గణాంకాలు వీళ్లకు లేవు. టాప్-3 బ్యాటర్లు డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్‌లపై ఆ జట్టు ఎక్కువగా ఆధారపడుతోంది. సాధారణంగా భారీ స్కోరు చేయటంలో, లక్ష్యాలను ఛేదించటంలో టాప్-3 బ్యాటర్లలో ఒకరు 15 ఓవర్ల పాటు క్రీజులో కుదురుకోవాలి. కానీ ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో పవర్‌ప్లే ముగియకముందే ఈ ముగ్గురు బ్యాటర్లు డగౌట్‌కు చేరుకున్నారు. లోయర్ ఆర్డర్‌లో ధనాధన్ ముగింపులపై యువ బ్యాటర్ శివం దూబె సూపర్ కింగ్స్ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ శివం దూబె ఈ సీజన్లో ఇంకా ఫామ్‌లోకి రాలేదు. రవీంద్ర జడేజా తనదైన మ్యాజిక్ చూపించాలని తపిస్తున్నా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం లభించటం లేదు. అంతిమంగా, ఓ ఓవర్‌లో 20 పరుగులు చేయాల్సిన దశలో బౌలర్‌పై ఒత్తిడి పెంచే బ్యాటర్ సూపర్‌కింగ్స్ శిబిరంలో కరువయ్యాడు.

లక్ష్యం లేని వ్యూహం? : సూపర్‌కింగ్స్ వ్యూహం సైతం నిరాశపరిచేలా ఉంది.

ఇతర జట్లు 200-250 స్కోర్లను అలవోకగా బాదగల బ్యాటింగ్ లైనప్‌లను తయారు చేసుకుంటే.. సూపర్‌కింగ్స్ పాత పంథాలోనే నడుస్తోంది. బెంగళూర్‌తో మ్యాచ్‌లో చివరి ఏడు ఓవర్లలో 80 పరుగులు అవసరమైన దశలో ఎం.ఎస్ ధోని కంటే ముందుగా రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇటువంటి వ్యూహంతో ఏ విధంగా విజయాలపై గురి పెట్టాలని ఆశిస్తున్నారో జట్టు మేనేజ్‌మెంట్‌కే తెలియాలి. ఆ మ్యాచ్‌లో చెన్నై 50 పరుగుల భారీ తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్పిన్ త్రయం ఓవర్ల కోటా పూర్తి చేయలేదు. మధ్యాహ్నం మ్యాచ్‌లో బౌలర్లకు అనుకూలత ఎక్కువగా ఉంటుంది. అటువంటిది ప్రపంచ శ్రేణి స్పిన్నర్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని లోప భూయిష్టమైన ప్రణాళికలు సూపర్‌కింగ్స్ శిబిరం రచిస్తోంది. పస లేని బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాలను ఛేదించినప్పుడు సూపర్‌కింగ్స్ చేతులెత్తేస్తుంది. ముంబయి ఇండియన్స్‌పై 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్నే 19.1 ఓవర్లలో ముగించిన సూపర్‌కింగ్స్.. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌పై 197 ఛేదనలో 146 పరుగులే చేసింది. 50 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. రాజస్థాన్ రాయల్స్‌పై 183 ఛేదనలో 176 పరుగులే చేసి 6 పరుగుల తేడాతో ఓడింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 184 పరుగుల ఛేదనలో 158 పరుగులకే పరిమితమైంది. 25 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

సమయం లేదు! : చెపాక్‌లో చెన్నై మరో నాలుగు మ్యాచులే ఆడాల్సి ఉంది. ఇప్పటికే ఏడుగురు విదేశీ ఆటగాళ్లను తుది జట్టులో ప్రయోగించారు. నాలుగు మ్యాచుల్లో 17 మంది ఆటగాళ్లను బరిలోకి దింపారు. ఏ కాంబినేషన్ సైతం సూపర్‌కింగ్స్‌కు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. సీజన్‌లో సహజంగా 11-12 మందితోనే వేట సాగించటం సూపర్‌కింగ్స్ శైలి. ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో ఏ కూర్పు కుదరటం లేదు. లీగ్ దశలో మరో 10 మ్యాచులే ఆడాల్సి ఉండగా.. లోపాలు దిద్దుకునేందుకు సూపర్‌కింగ్స్‌కు ఇదే సరైన తరుణం. లేదంటే, ఈ సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్‌పై ఆశలు వదులుకోవాల్సిందే.

– స్పోర్ట్స్ డెస్క్

సిపిఎం 24వ అఖిల భారత మహాసభ

శాఖ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి

సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబి

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎం.ఎ. బేబి

కొడియేరి బాలకష్ణన్ మెమోరియల్ హాల్ నుంచి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచేందుకు, పార్టీ శాఖలను మరింత చురుగ్గా పని చేయించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానని సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం ఎం.ఎ. బేబి అన్నారు. పార్టీ సభ్యత్వం 10లక్షలు దాటింది. "శాఖ స్థాయిలో పని మరింత సమర్ధవంతంగా, ప్రభావవంతంగా ఉండేలా చూస్తామని అన్నారు. వర్గ, ప్రజా సంఘాలలో దాదాపు 5 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. ఈ నిర్మాణ సామర్థ్యాన్ని మనం సమర్ధవంతంగా ఉపయోగించుకోగలిగితే పురోగతి సాధించవచ్చు. సంక్షోభాలు, సవాళ్లను అధిగమించవచ్చు. కేంద్ర కమిటీలో మహిళల ప్రాతినిధ్యం పదిహేడు నుండి 20 శాతానికి పెరిగింది. మనకు ఇంతకన్నా ఎక్కువ ప్రాతినిధ్యం అవసరం. పితస్వామ్య సమాజంలో మహిళల హోదాను పెంచడం, వారి హక్కులను కాపాడుకోవడం అవసరం. పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ నుంచి రిలీవ్ అయిన నాయకులు కేంద్ర నాయకత్వ పనికి తమదైన సహకారాన్ని అందిస్తారు. సీతారాం ఏచూరి మరణానంతరం, పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ సమిష్టి కషి ద్వారా పార్టీ మహాసభ రాజకీయ, నిర్మాణ నివేదికల ఆమోద ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. రాజకీయ, సైద్ధాంతిక , నిర్మాణ పరమైన విధులను నెరవేర్చడంలో ప్రకాశ్ కరత్ ప్రధాన పాత్ర పోషించారు.దేశ రాజ్యాంగం, లౌకికవాదం , ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న దృఢ సంకల్పాన్ని మహాసభ తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నేతత్వంలో లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగంపై దాడి కొనసాగుతోంది. సినిమా నిర్మాతలు కూడా వారి దాడులను ఎదుర్కోవలసి వస్తుంది. ఇటీవల విడుదలైన ఒక మలయాళ సినిమా ఎదుర్కొన్న దాడి దీనికి ఉదాహరణ. హిందూత్వ మతవాదులకు వ్యతిరేకంగా విస్తత కూటమిని నిర్మించాలని ఎంఏ బేబీ పిలుపునిచ్చారు.

విద్యార్థిసంఘంలో ఉన్నప్పుడు సీతారాం ఏచూరి తదితరులతో ఎం.ఎ.బేబి (ఎడమ నుంచి నాలుగవ వ్యక్తి)

ఉద్యమాలే ఊపిరిగా ...

మదురై నుంచి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మరియం అలెగ్జాండర్ బేబీ (ఎంఎ బేబీ) విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. కళాశాల రోజుల్లోనే వివిధ సామాజిక అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేయటం ఆయనకు అలవాటు. సాహిత్య, సాంస్కృతిక రంగాలపైనా అమిత ఆసక్తితో అనేక పుస్తకాలు అధ్యయనం చేసేవారు. ప్రస్తుతం పొలిట్‌బ్యూరో సభ్యులు సిపిఐ(ఎం) 6వ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదురైలో జరిగిన 24వ సిపిఐ(ఎం) మహాసభలో కేంద్ర కమిటీ ఆయనను ఎన్నుకుంది. ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ తరువాత కేరళ నుంచి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో వ్యక్తిగా బేబీ నిలిచారు.

కేరళలోని కొల్లాం జిల్లాలోని ప్రాక్కుళంలో 1954 ఏప్రిల్‌లో పి.ఎం. అలెగ్జాండర్ , లిల్లీ దంపతులకు ఆయన జన్మించారు. స్వగ్రామం ప్రాక్కులంలోనే ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య పూర్తి చేశారు. ఉన్నత పాఠశాల విద్య సమయంలోనే రాజకీయాలపై మక్కువ పెంచుకున్నారు. ఎం.ఎ బేబీ ప్రాక్కుళంలోని ఎన్ఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నప్పుడు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) మాతసంస్థ అయిన కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరారు. ఇంటర్మీడియట్ కొల్లంలోని ఎస్.ఎన్ కళాశాలలో చదివారు. ఎస్ఎన్ కాలేజీలో పొలిటికల్ సైన్స్‌లో బిఎలో చేరి, తరువాత ప్రజా ఉద్యమాలకు అంకితమయ్యారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐలలో అనేక బాధ్యతాయుతమైన పదవులను నిర్వహించారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. 2006లో కొల్లం నుంచి శాసనసభ్యుడిగా గెలిచి, అచ్యుతానందన్ ముఖ్యమంత్రిగా ఉన్న కేరళ వామపక్ష ప్రభుత్వంలో విద్యామంత్రిగా ఉన్నారు. 2011లో రెండోసారి శాసనసభకు ఎన్నికయ్యారు. 2012లో కేరళలోని కొజికోడ్‌లో జరిగిన 20వ సిపిఐ(ఎం) మహాసభల్లో పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఇరవై ఏళ్ల వయసులో బేబీ ఎస్ఎఫ్ఐ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1979లో విద్యార్థి సంఘం అఖిల భారత అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 1987లో డివైఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1986 నుంచి 1998 వరకూ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అప్పుడు 32 ఏళ్ల వయస్సున్న బేబీ వివిధ అంశాలపై విలువైన ప్రసంగాలు చేసి, సీనియర్ సభ్యుల మన్ననలు అందుకున్నారు. సబార్డినేట్ కమిటీలో ఉన్నప్పుడు ఐక్యరాజ్యసమితిలో ఆయన చేసిన ప్రసంగం చాలా ప్రశంసలు అందుకొంది.

క్యూబా సంఘీభావ కమిటీకి మొదటి కన్వీనర్‌గా బేబీ పనిచేశారు. ప్రపంచ శాంతి కోసం ఏర్పడ్డ అఖిల భారత శాంతి సంఘీభావ కమిటీకి ప్రధాన కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వహించారు. 2006లో కేరళ శాసనసభకు ఎన్నికై, అచ్యుతానందన్ ముఖ్యమంత్రిగా ఉన్న వామపక్ష ప్రభుత్వంలో విద్య, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు. కళాకారులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన కృషికిగానూ అభినవ్ రంగమండల్ స్థాపించిన మొదటి అర్జున సింగ్ పురస్కారాన్ని అందుకున్నారు. విస్తృతంగా అధ్యయనం చేసే బేబీ పలు పుస్తకాలు రాశారు. అనేక వ్యాసాలు ప్రచురించారు. పలు గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. బేబీకి భార్య బెట్టీ లూయిస్, కుమారుడు అశోక్ బెట్టీ నెల్సన్ ఉన్నారు. కుమారుడు అశోక్ సంగీత రంగంలో ఉన్నారు.

పొలిట్‌బ్యూరోలోకి మరో తెలుగు బిడ్డ

ప్రజాశక్తి బ్యూరో, అమరావతి

మదురై మహాసభలో సిపిఎం పొలిట్ బ్యూరోలోకి మరో తెలుగుబిడ్డ ఆర్ అరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. డాక్టర్ కె హేమలత, శ్యామ్ సుందర్ దంపతులకు 1974 అక్టోబరులో ఒరిస్సాలోని గంజాం జిల్లా బరంపురంలో జన్మించారు అరుణ్. ఆయన పాఠశాల విద్య మచిలీపట్నంలో సాగింది. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చదివారు. పోస్టు గ్రాడ్యుయేషన్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 1995-97లో పూర్తి చేశారు. 1998-99 , 2002-03 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, 2002-2003లో కార్యదర్శిగా, 2005-2008 మధ్య ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షునిగా ఆయన పనిచేశారు. 1986లో ఏడవ తరగతి చదువుతుండగా ఎస్ఎఫ్ఐలో చేరారు. విద్యార్థి నాయకునిగా ఉండగా అనేక పోరాటాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 1993 సెప్టెంబరు2న విజయవాడలో భారత్ బంద్‌లో పాల్గొన్నప్పుడు అరుణ్ కుమార్‌ను పోలీసులు పట్టుకుని బట్టలూడదీసి తీవ్రంగా కొట్టారు. 1992లో ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సభ్యునిగా చేరారు.2015 విశాఖలో జరిగిన పార్టీ అఖిల భారత మహాసభలో కేంద్ర కమిటీ ఆహ్వానితుడిగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్‌లో జరిగిన మహాసభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పార్టీలో అంతర్జాతీయ వ్యవహారాల విభాగం బాధ్యతలను ఆయన చూశారు.

విద్యార్థి దశ నుంచే పోరాటాల్లోకి

వి శ్రీనివాసరావు ఉద్యమ జీవితం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా తిరిగి ఎన్నికైన వి.శ్రీనివాసరావు విద్యార్థిదశ నుండే ఉద్యమాల్లోకి వచ్చారు. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు ఇవ్వాలని ఆందోళన నిర్వహించారు. భూపోరాటంలో అరెస్టయి జైలు జీవితం అనుభవించారు. ప్రకాశం జిల్లా మద్రిపూడి మండలం కెల్లంపల్లి వి.శ్రీనివాసరావు స్వగ్రామం. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమార్తెలు. 1974-76లో నెల్లూరు జిల్లా కావలి జవహర్ భారతి కళాశాలలో ఇంటర్ చదివారు. అప్పటికే అక్కడ ప్రస్తుత సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు డిగ్రీ చదువుతూ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా పోటీ చేయగా, ఆయన తరుపున శ్రీనివాసరావు ప్రచారం చేశారు. 1978-79లో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగాను, 1979-82 వరకూ కార్యదర్శిగానూ పని చేశారు. కావలి భూపోరాటంలో పాల్గొని, 11 రోజులపాటు జైల్లో ఉన్నారు. 1984లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి విజయవాడ వచ్చారు. 1985లో గుంటూరులో జరిగిన మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభునిగా ఎన్నికయ్యారు. 1992లో రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1997లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులయ్యారు. 2000-2005 వరకూ ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులుగా బాధ్యతలు నిర్వహించారు. 2005లో కేంద్ర కమిటీ సభ్యులుగానూ, కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులుగానూ బాధ్యతలు చేపట్టారు. దళిత శోషణ్ ముక్తిమంచ్ (డిఎస్ఎంఎం) వ్యవస్థాపక కన్వీనర్‌గా ఉన్నారు. కేంద్రస్థాయిలో రైతుల సమస్యలపైనా, పేదల భూ సమస్యలపైనా పోరాటాలు నిర్వహించారు. ఎపి భవన్ ముందు ధర్నా సమయంలో పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారు. 2018లో తిరిగి రాష్ట్ర కమిటీ బాధ్యతల్లోకి వచ్చి కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్నారు. 2021లో తాడేపల్లిలో జరిగిన సిపిఎం 26వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా తొలిసారి ఎన్నికయ్యారు.

తొలిసారి కేంద్ర కమిటీలోకి...

తొలిసారి కేంద్ర కమిటీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి, కె లోకనాథం ఎన్నికయ్యారు. సీనియర్ నాయకులు ఎం.ఎ.గఫూర్ కేంద్ర కమిటీ నుంచి రిలీవయ్యారు.

లోకనాథం ఉద్యమ ప్రస్థానమిదీ..

సిపిఎం అఖిల భారత 24వ మహాసభలో కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన కె.లోకనాథం ఎన్నో పోరాటాలకు నేతృత్వం వహించారు. 1989లో విశాఖలో ఎస్ఎఫ్ఐలో చేరికతో ఆయన ఉద్యమ ప్రస్థానం ఆరంభమైంది. 1992లో విశాఖ నగరంలోని కృష్ణా కాలేజీలో డిగ్రీ చదువుతుండగా విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ తరపున అధ్యక్షులుగా గెలిచారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, కేంద్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్న కాలంలో భూ సమస్యలపై పలు పోరాటాలు చేపట్టారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) బాధ్యతల్లో ఉన్నపుడు కులవివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారు. 1989లో ఆయన సిపిఎంలో చేరారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కమిటీ సభ్యులుగా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, విశాఖ నగర కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వహించారు. జిల్లాల విభజన తరువాత అనకాపల్లి జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2024 డిసెంబర్‌లో జరిగిన జిల్లా మహాసభ వరకూ కొనసాగారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్నారు. ఇటీవల సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మధురైలో జరిగిన సిపిఎం అఖిలభారత 24వ మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

గ్రామ స్థాయి నుంచి అఖిల భారత స్థాయికి....

నాగార్జున విశ్వ విద్యాలయం నుంచి లా పట్టా పుచ్చుకున్న దూళిపాళ్ల రమాదేవి ప్రజల కోసం పనిచేసేందుకు 1985లో సిపిఎంలో చేరారు. 1987 నుంచి 1990 వరకు, 2002 నుంచి 2005 వరకు ఐద్వా సెంట్రల్ కమిటీ సభ్యురాలిగా, 2015 నుంచి 2025 వరకూ ఐద్వాలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. 1989 -2000 మధ్య రేపల్లె డివిజన్‌లో పార్టీ ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1999లో రేపల్లె నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2005 నుంచి 2014 వరకు ఉమ్మడి గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శిగా పనిచేశారు. ఈ కాలంలో పలు ప్రజా ఉద్యమాలు నిర్వహించారు. సుందరయ్య కాలనీ, ప్రగతి నగర్ వంటి కాలనీలు ఏర్పడ్డాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా మొత్తం నాగార్జున సాగర్ నుంచి గుంటూరు వరకు జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ 'గుంటూరు ఘంటారావం' పేరుతో పాదయాత్ర నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం, ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోరుతూ ఈ పాదయాత్ర చేపట్టారు.

డీప్ సీ మైనింగ్‌ను నిషేధించండి

సీతారాం ఏచూరి నగర్ (మదురై)నుండి ప్రజాశక్తి ప్రతినిధి

దేశవ్యాప్తంగా కోట్లాది మత్స్యకారుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్న డీప్ సీ మైనింగ్ విధానాన్ని నిషేధించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిలభారత మహాసభలో తీర్మానం చేసింది.కార్పొరేట్ లాభాలను దష్టిలో ఉంచుకుని ప్రకతి వనరులను ప్రైవేట్ రంగానికి అప్పగిస్తూ, సముద్ర జీవవైవిధ్యాన్ని అస్థిరపరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఈ విధానం క్షీణింపచేస్తోందని తీర్మానంలో పేర్కొన్నారు. విధ్వంసకరమైన ఈ చర్య నుంచి మోడీ ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని, కేంద్ర కమిటీ సభ్యుడు టి.ఎం. థామస్ ఐజాక్ ప్రవేశపెట్టిన తీర్మానంలో డిమాండ్ చేశారు. ఈ తీర్మానానికి కేంద్ర కమిటీ సభ్యుడు అలీ కిశోర్ పట్నాయిక్ మద్దతు ఇచ్చారు. 'సముద్ర మైనింగ్ చట్టం (2002)కు 2023లో చేసిన సవరణలతో, లోతు సముద్రాల్లోని ఖనిజ వనరులను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు దోపిడి చేసుకునేలా అవకాశం కల్పించారు. 2023 వరకు, తీర ప్రాంతాల్లో మైనింగ్ ప్రారంభించేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ లాంటి సంస్థలకే అనుమతి ఉండేది. కానీ చట్టంలో మార్పులు చేసిన తర్వాత, ప్రైవేట్ కంపెనీలకూ అనుమతి లభించింది. దీని ద్వారా అడ్డు అదుపు లేని వనరుల దోపిడికి తెరతీశారు. విచ్చలవిడిగా జరిగే ఈ మైనింగ్ వల్ల ప్రకతి సిద్ధంగా ఏర్పడిన రక్షణ వ్యవస్థలు బలహీనపడతాయి. ఫలితంగా సునామీ, తుపానులు, భూకంపాలు, సముద్ర జీవుల నాశనం వంటి విపత్తులు సంభవించే అవకాశం ఉంది. భారీ స్థాయిలో కర్బన ఉద్గారాలు విడుదలవుతాయి. దీంతో గ్లోబల్ వార్మింగ్ మరింత తీవ్రతరం అవుతుంది.' అని తీర్మానంలో పేర్కొన్నారు.

బహిరంగ సభవద్ద ఎర్రజెండాల కోలాహలం

మహిళాదళం డప్పుల దరువు

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ (62) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. ఆ పార్టీ అఖిల భారత మహాసభల్లో పాల్గొనేందుకు ప్రతినిధిగా మదురై వెళ్లిన శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం అస్వస్థతకు గురయ్యారు. పార్టీ నాయకులు మదురైలోని అపోలో ఆస్పత్రిలో వెంటనే చేర్పించారు. అప్పటి నుంచి అక్కడే వైద్య సేవలు పొందుతుండగా ఆదివారం మధ్యాహ్నం మరోసారి తీవ్ర గుండెపోటు వచ్చింది. వెంటనే వైద్యులు సిపిఆర్ ద్వారా ప్రాణాపాయం నుంచి బయట పడేయాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. శ్రీకాంత్ భౌతికకాయాన్ని సోమవారం ఉదయం కల్లా ఖమ్మం తీసుకురానున్నారు. శ్రీకాంత్‌కు భార్య నాగసులోచన, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ భౌతికకాయాన్ని అపోలో ఆస్పత్రిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య, ఎం.సాయిబాబు తదితరులు సందర్శించారు. శ్రీకాంత్ 1980లో సిపిఎంలో చేరి, 1991నుంచి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా ఉన్నారు.

సంతాపం : శ్రీకాంత్ మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సిపిఎం 24వ అఖిల భారత మహాసభ

ఎర్రదండు కవాతుతో పులకించిన మదురై

మదురై నుంచి బివియన్ పద్మరాజు

'జనమా.. ఎర్రపూల వనమా...' కమ్యూనిస్టు పార్టీల మీటింగులకు హాజరయ్యే జనాన్ని ఉద్దేశించి పత్రికల్లో పెట్టే శీర్షికిది. ఆ శీర్షికకు నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తూ తమిళనాడులోని మదురైలో ఆదివారం జనప్రవాహం హోరెత్తింది. పది వేల మంది రెడ్‌షర్ట్ వలంటీర్లు నిర్వహించిన కవాతుతో ఆ నగరం పులకించింది. 'లెఫ్ట్.. రైట్.. లెఫ్ట్.. రైట్... ఇంక్విలాబ్ జిందాబాద్, సిపిఎం జిందాబాద్, లాంగ్‌లివ్.. లాంగ్‌లివ్ మార్క్సిజం, లెనినిజం...' అంటూ నినదిస్తూ, బ్యాండ్ శబ్దాలకు అనుగుణంగా లయబద్ధంగా అడుగులేస్తూ వారు ముందుకుసాగిన తీరు కన్నుల పండువుగా సాగింది. సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా మదురైలోని మస్తాన్‌పట్టి మైదానం (కామ్రేడ్ ఎన్.శంకరయ్య స్క్వేర్)లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు మధ్యాహ్నం 3 గంటల నుంచే పోటెత్తారు. ఎర్ర చొక్కాలు ధరించి యువకులు, ఎర్రచీరలు ధరించి మహిళలు సభా ప్రాంగణానికి గుంపులు గుంపులుగా చేరుకున్నారు. ఐదారేళ్ల పిల్లలు సైతం ఎర్రజెండాలు చేబూని బహిరంగ సభకొచ్చారు. వృద్ధులు సైతం పాత తరం నాయకులను, వారి త్యాగాలను స్మరిస్తూ పెద్దపెట్టున నినదించారు. రెడ్ షర్టు వలంటీర్లు నిర్వహించిన కవాతు మాత్రం ఆద్యంతం అదరగొట్టింది. సిపిఎం అగ్రనేతలు సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్ధదేవ్ భట్టాచార్య, శంకరయ్య తదితరులను స్మరిస్తూ, వారి చిత్రపటాలతో కూడిన జెండాలను పట్టుకుని నిర్వహించిన కవాతు... ఆయా నేతలు దేశానికి, ప్రజలకు చేసిన సేవలను అడుగడుగునా గుర్తు చేసుకుంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ మార్చ్‌ఫాస్ట్ రాత్రి 9 గంటల వరకూ నిరాటంకంగా కొనసాగి అబ్బురపరిచింది.

మరోవైపు తమిళనాడు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక నుంచి కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు బస్సులు, కార్లు, జీపుల్లో బహిరంగ సభకు తరలొచ్చారు. వారికి మదురైతోపాటు తమిళనాడు నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, అభిమానులు తోడయ్యారు. దీంతో మదురై నాలుగు వైపులా ఇసుకేస్తే రాలనంత జనం. రోడ్లన్నీ వారితో నిండిపోయాయి. నేతల ప్రసంగాలు ఇంకాసేపట్లో ముగుస్తాయనగా భారీ వర్షం బహిరంగ సభ ప్రాంగణాన్ని ముంచెత్తింది. అంత వానలోనూ జనాలు ఏమాత్రం కదలకుండా తమ అభిమాన నాయకుల ప్రసంగాలను వినటాన్ని బట్టి మార్క్సిస్టు పార్టీ పట్ల వారికున్న అభిమానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

'మదుర' స్మృతులతో వీడ్కోలు...

ఈనెల రెండు నుంచి ఆరు వరకు ఐదు రోజులపాటు అత్యంత క్రమశిక్షణాయుతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగిన సిపిఎం మహాసభ ఆదివారం జయప్రదంగా ముగిసింది. 1953లో కమ్యూనిస్టు పార్టీ మహాసభకు ఆతిథ్యమిచ్చిన మదురై, 1972లో సిపిఎం మహాసభకు తొలిసారి వేదికైంది. ఆ తర్వాత ఇప్పుడు రెండోసారి మార్క్సిస్టు పార్టీ మహాసభను ఇక్కడ నిర్వహించారు. ఇలాంటి గత మదుర స్మృతులెన్నింటిలో నెమరువేసుకుంటూ.. మహాసభ ఇచ్చిన కర్తవ్యాలను భుజాన వేసుకుని ప్రతినిధులు ఆదివారం తమ తమ సొంత రాష్ట్రాలకు పయనమయ్యారు.

18 మందితో సిపిఎం పొలిట్ బ్యూరో

ఐదు రోజులపాటు మదురైలో జరిగిన సిపిఎం అఖిల భారత మహాసభ ఆఖరి రోజైన ఆదివారం 85 మందితో కొత్త కేంద్ర కమిటీని ఎన్నుకుంది. 18 మందితో కూడిన పొలిట్ బ్యూరో ఏర్పాటైంది. ఎంఎ.బేబి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కేంద్ర కమిటీకి 30 మంది, పొలిట్‌బ్యూరోకి ఎనిమిది మంది కొత్తగా ఎన్నికయ్యారు. ఎంఎ గఫూర్ కేంద్ర కమిటీ నుంచి రిలీవ్ అయ్యారు.

ఎంఎ.బేబి

పినరయి విజయన్

బివి.రాఘవులు

తపన్ సేన్

నీలోత్పల్ బసు

ఎమ్‌డి.సలీమ్

ఎ.విజయరాఘవన్


అశోక్‌ధావలే

రామచంద్రన్ డోమ్

ఎంవి.గోవిందన్ మాస్టర్

అమ్రారామ్

విజూ కృష్ణన్

మరియం ధావలే

యు.వాసుకి

కె.బాలకృష్ణన్

జితేంద్ర చౌదరి

శ్రీదీప్ భట్టాచార్య

అరుణ్‌కుమార్

85 మందితో కేంద్ర కమిటీ

1. పినరయి విజయన్
2. బివి రాఘవులు
3. ఎంఎ బేబి
4. తపన్ సేన్
5. నీలోత్పల్ బసు
6. ఎమ్‌డి సలీం
7. ఎ విజయరాఘవన్
8. అశోక్ ధావలే
9. రామచంద్ర డోమ్
10. ఎంవి గోవిందన్ మాస్టర్
11. వి. శ్రీనివాసరావు
12. సుప్రకాష్ తాలూక్దార్
13. ఇష్ఫాకుర్ రెహమాన్
14. లల్లన్ చౌదరి
15. అవదేశ్ కుమార్
16. ప్రకాష్ విప్లవ్
17. మొహమ్మద్. యూసుఫ్ తరిగామి
18. పికె శ్రీమతి (మహిళ)
19. ఇపి జయరాజన్
20. థామస్ ఐజాక్
21. కెకె శైలజ (మహిళ)
22. ఎలమరం కరీం
23. కె రాధాకృష్ణన్
24. కెఎన్ బాలగోపాల్
25. పి రాజీవ్
26. పి సతీదేవి (మహిళ)
27. సిఎస్ సుజాత (మహిళ)
28. జస్వీందర్ సింగ్
29. సుఖ్వీందర్ సింగ్ షెఖో
30. అమ్రా రామ్
31. కె. బాలకృష్ణన్
32. యు వాసుకి (మహిళ)
33. పి. సంపత్
34. పి. షణ్ముగం
35. టి వీరభద్రం
36. జితేంద్ర చౌదరి
37. హీరాలాల్ యాదవ్
38. శ్రీదీప్ భట్టాచార్య
39. సుజన్ చక్రవర్తి
40. అభాస్ రే చౌదరి
41. షమిక్ లాహిరి
42. సుమిత్ దే
43. డెబ్లినా హెంబ్రామ్ (మహిళ)
44. కె హేమలత (మహిళ)
45. రాజేంద్ర శర్మ
46. ఎస్ పుణ్యవతి (మహిళ)
47. మురళీధరన్
48. అరుణ్ కుమార్
49. విజూ కృష్ణన్
50. మరియం ధావలే (మహిళ)
51. ఎఆర్ సింధు (మహిళ)
52. ఆర్ కరుమలయన్
53. కెఎన్ ఉమేష్
54. విక్రమ్ సింగ్

కొత్తవారు :

55. అనురాగ్ సక్సేనా
56. హెచ్‌ఐ భట్
57. ప్రేమ్‌చంద్
58. సంజయ్ చౌహాన్
59. కె ప్రకాష్
60. టిపి రామకృష్ణన్
61. పుతలత్ దినేషన్
62. సలీఖా (మహిళ)
63. అజిత్ నవలే
64. వినోద్ నికోల్
65. సురేష్ పాణిగ్రహి
66. కిషన్ పరీక్
67. ఎన్. గుణశేఖరన్
68. జాన్ వెస్లీ
69. ఎస్ వీరయ్య
70. దేబబ్రత ఘోష్
71. సయ్యద్ హుస్సేన్
72. కొన్నయికా ఘోష్ (మహిళ)
73. మీనాక్షి ముఖర్జీ (మహిళ)
74. సమన్ పాఠక్
75. మానెక్ డే
76. నరేష్ జమాటియా
77. రతన్ భౌమిక్
78. కృష్ణ రక్షిత్ (మహిళ)
79. కె.లోకనాథం
80. కె బాలభారతి (మహిళ)
81. డి. రమాదేవి (మహిళ)
82. టి జ్యోతి (మహిళ)
83. రాజేంద్ర సింగ్ నేగి
84. సాయిబాబు
85. తర్వాత ప్రకటిస్తారు.

కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు

1. సుదీప్ దత్తా
2. బాల్‌సింగ్
3. జాన్ బ్రిట్టాస్
4. సుదన్వ దేష్‌పాండే

కేంద్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు

1. మాణిక్ సర్కార్
2. ప్రకాశ్ కరత్
3. బృందా కరత్ (మహిళ)
4. సుభాషిణి అలీ (మహిళ)
5. ఎస్.రామచంద్రన్ పిళ్లై
6. బిమన్ బసు
7. హన్నన్ మొల్లా

సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా జి.రామకృష్ణన్

కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా జి.రామకృష్ణన్ ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ సభ్యులుగా జి.రామకృష్ణన్, ఎం.విజయకుమార్, యు.బసవరాజు, రాబిన్ దేబ్, జోగేంద్ర శర్మ, రమా దాస్ (మహిళ)లను మహాసభ ఎన్నుకుంది. అనంతరం కమిషన్ సభ్యులు సమావేశమై చైర్మన్‌ను ఎన్నుకున్నారు.

నిర్మాణ నివేదిక ఏకగ్రీవ ఆమోదం

సీతారాంఏచూరి నగర్ (మదురై)నుండి ప్రజాశక్తి ప్రతినిధి

నిర్మాణ నివేదికను సిపిఎం అఖిలభారత మహాసభ ఆదివారం ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతకుముందు ఈ నివేదికపై జరిగిన చర్చకు పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ సమాధానం ఇచ్చారు. అనంతరం మహాసభ ఈ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్టీ నిబంధనావళికి కొన్ని సవరణలను ప్రకాశ్ కరత్ ప్రతిపాదించారు. వీటిని కూడా పార్టీ మహాసభ ఆమోదించింది.

అనువాద విభాగంలో తెలుగీకరణ చేస్తున్న రాంభూపాల్

ఎప్పటికప్పుడు అనువాదం

సీతారాంఏచూరి నగర్ నుండి ప్రజాశక్తి ప్రతినిధి

సిపిఎం అఖిల భారత మహాసభ అంటేనే దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతినిధులు సహజంగానే వారి మాతృభాషలో మాట్లాడటానికి ఆసక్తి చూపుతారు. కార్మికవర్గ పార్టీ కావడంతో ఎక్కువ మంది ప్రతినిధులు ఆ వర్గాల నుండే వస్తారు. దీంతో ఇంగ్లీషు ఉపన్యాసాలు కూడా అందరికి అర్థం కావడం ఒక్కోసారి సమస్యగా మారుతుంది. దీంతో ప్రతిసారి అనువాదం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తాజాగా మదురైలో జరుగుతున్న సమావేశంలో ఆ సమస్య తప్పింది. ప్రతినిధులు హిందీతో పాటు ఏ భాషలో మాట్లాడినా ఎప్పటకప్పుడు ఇతర భాషల్లోకి అనువాదం చేసే ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రతినిధులు హెడ్‌సెట్ పెట్టుకుంటే చాలు! సాధారణంగా పార్లమెంటు , వంటి అత్యున్నత స్థాయి సమావేశాల్లో ఈ అనువాద సాంకేతికతను వాడుతున్నారు. సిపిఎం తాజా మహాసభలో ఆ సాంకేతికతను వినియోగించారు. హిందీ, ఇంగ్లీష్, మలయాళం, బెంగాలీ, తమిళం, తెలుగుతో పాటు మరికొన్ని భాషల్లోనూ ఈ అనువదాన్ని అందుబాటులో ఉంచారు. దీనికోసం తమిళనాడు రాష్ట్ర కమిటీలోని సాంకేతిక, మౌలిక వసతుల కమిటీ ప్రత్యేకంగా ఒక యాప్ ను అభివృద్ధి చేసింది మహాసభ జరుగుతున్న హాలులో మాత్రమే పనిచేసేలా ఈ యాప్‌ను రూపొందించారు. చర్చల గోప్యత ను దృష్టిలో ఉంచుకొని ఈ విధానాన్ని అవలంబించినట్లు తమిళనాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతన్ తెలిపారు.

'సెల్ఫీ విత్ మార్క్స్' సూపర్ హిట్

సీతారాం ఏచూరి నగర్: సీపీఐ(ఎం) 24వ పార్టీ కాంగ్రెస్ కోసం వివిధ దేశాల నుండి మదురైకి వస్తున్న కార్మికులను స్వాగతించడానికి కార్ల్ మార్క్స్ బుద్ధదేవ్ భట్టాచార్య గేటు ముందు వేచి ఉన్నారు. తముక్కం మైదాన్‌లోని ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన కార్ల్ మార్క్స్ పూర్తి నిడివి మైనపు విగ్రహం సెల్ఫీ పాయింట్ సూపర్ హిట్ అయింది. మహసభ చివరి రోజు కూడా మైనపు మార్క్స్ బొమ్మ పక్కన కూర్చొని సెల్ఫీ దిగడానికి బారులు తీరారు. ఫోటోలు తీసుకోవడానికి మండే ఎండలో వేచి ఉన్న ప్రజల వరుస పొడవుగా పెరిగింది.

సీనియర్ నాయకులు, స్వచ్ఛంద సేవకులు, పార్టీ కార్యకర్తలు,సాంస్కృతిక కార్యక్రమాల కోసం వచ్చిన సినీ నటుడు సముద్రఖని, దర్శకుడు వెట్రిమారన్ నుండి వేలాది మంది కార్ల్ మార్క్స్‌తో ఫోటోలు దిగారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో డీపీ, ప్రొఫైల్ పిక్చర్, రీల్స్, వీడియోలుగా ఇది ట్రెండ్‌గా మారడంతో, తమిళనాడులోని అనేక ప్రాంతాల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు. కొంతమంది సాంప్రదాయ ఫోటోలకే కట్టుబడి ఉండగా, మరికొందరు తమ చిత్రాలలో శుభాకాంక్షలు, కరచాలనాలు వంటి విభిన్నమైన వాటిని కోరుకుంటారు. జర్నలిస్టులు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లుగా ఫోటోలు తీస్తారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, పార్టీ నాయకుల పేర్లను పిల్లలకు పెట్టడం ఆచారంగా ఉన్న మదురైలో, మార్క్స్‌తో ఫోటోలు దిగుతున్న వారిలో ఎంగెల్స్, జ్యోతి బసు, రణదివే ఉన్నారు. మదురైకి చెందిన శిల్పి శరణ్ రాజ్ తన శిల్పానికి అంచనాలకు మించి ఆదరణ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. అతను తమిళనాడు ముర్పోక్ ఎజుతలార్, కలైంజ్ఞర్కల్ సంఘానికి క్రియాశీల సభ్యుడు. ఈ సెల్ఫీ పాయింట్‌ను నిర్వాహక కమిటీ కార్యదర్శి, మదురై ఎంపి వెంకటేశన్ సూచన మేరకు ఏర్పాటు చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68